
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 21, మే 2025 16 పేజీలు

# పోస్టింగ్ కాస్ట్లీ

- కాసులు ఇస్తున్న.. ఖరారు కాని పోస్టులు
- రెండేళ్లు నో గ్యారంటీ...
- పోస్టింగ్ కంటే లూప్ లైన్ బెటర్..!!

జిల్లా పోలీసు శాఖలో అధికారులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. ఏళ్ల తరబడి పోస్టింగ్‌ల కోసం ఎదురుచూసిన అధికారులకు మారిన ప్రభుత్వం దిక్కు చూపుతుందను కుంటే నిర్దాక్షిణ్యంగా పక్కకు నెట్టింది. గత ప్రభుత్వాల మాదిరిగా అధికారులకు పోస్టింగ్ ఇప్పిస్తే ముడు పులు ఇవ్వాల్సిందేనని అధికార పార్టీ నేతలు తెగేసి చెప్పడంతో అందినకాడికి ముట్ట చెప్పిన అధికారులకు, అధికారం అందని ద్రాక్షగా మారిం దనే చెప్పుకోవచ్చు. కాసులు కుమ్మరించినా గ్యారంటీ లేని కాస్ట్లీ పోస్టింగులు చేయలేమని పోలీస్ అధికారులు వెనుకడుగు వేస్తున్న వైనంపై వార్త ప్రత్యేక కథనం.. కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

2 లో..

# దేశానికి రోల్ మోడల్ భూభారతి

- జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు
- 6వేల మంది సర్వేయర్లకు శిక్షణ
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- 20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2 లో..



కరీంనగర్,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చిన జిల్లా జడ్జి

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా జడ్జి జ్యోతిర్మయి సోమవారం పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. సాధారణ కాన్పు ద్వారా మగ బిడ్డ జన్మించాడని వైద్యులు తెలిపారు.



2లో...




# పోస్టింగ్ కాస్ట్లీ

## కాసులు ఇచ్చిన.. ఖరారు కానీ పోస్టులు

## రెండేళ్లు నో గ్యారంటీ...

## పోస్టింగ్ కంటే లూప్ లైన్ బెటర్..!!

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖలో అధికారులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయింది.ఏళ్ల తరబడి పోస్టింగ్ ల కోసం ఎదురుచూసిన అధికారులకు మారిన ప్రభుత్వం దిక్కు చూపుతుందనుకుంటే నిర్దాక్షిణ్యంగా పక్కకు నెట్టింది. గత ప్రభుత్వాల మాదిరిగా అధికారులకు పోస్టింగ్ ఇప్పిస్తే ముడుపులు ఇవ్వాల్సిందేనని అధికారపార్టీ నేతలు తెగేసి చెప్పడంతో అందిన కాడికి ముట్టచెప్పిన అధికారులకు, అధికారం అందని ద్రాక్షగా మారిందనే చెప్పుకోవచ్చు. కాసులు కుమ్మరించినా గ్యారంటీ లేని కాస్ట్ లీ పోస్టింగులు చేయలేమని పోలీస్ అధికారులు వెనకడుగు వేస్తున్న వైనంపై వార్త ప్రత్యేక కథనం.

### ఉత్తరాలే ఒకప్పుడు:

జిల్లాలో పోస్టింగ్ చేయాలంటే ఒకప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఉత్తరం ఇస్తే పోస్టింగ్ లు వచ్చేవి.అయితే ఉత్తరాలు ఇవ్వడానికి ఆయా పోస్టింగ్‌ను బట్టి ధర నిర్ణయం అవుతుండేది.. గత ప్రభుత్వ హాయంలో అధికారులు వరుసగా పోస్టింగ్ లు చేసి నేతల అనుచరులుగా ప్రసిద్ధికెక్కరు.ఇదిలా ఉంటే ప్రజా ప్రభుత్వం అంటూ అధికారం చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇంకో అడుగు ముందుకేసి నాటి అధికారుల వద్దే కాసులు తీసుకొని పోస్టింగ్ లు ఇస్తున్నారు. అయితే అప్పుడు జాబ్ గ్యారంటీ ఉండేది ఇప్పుడు అది కూడా లేదనే విమర్శలు వినిపిస్తున్నా యి. ఎవరు డబ్బులు ఇస్తే వారికే పోస్టింగ్ లు అన్నట్లుగా తయారయింది. కాసులే తప్ప కాలపరిమితి లేని ఉద్యోగాలు చేయలేమని కొంతమంది పోలీస్ అధికారులు పోస్టింగ్ చేయడానికి సైతం ముందుకు రావడం లేదు.

### నో టైమ్...నో గ్యారంటీ:

అధికారులు డబ్బులు పెట్టీ పోస్టింగ్‌లు తెచ్చుకున్న ఒకప్పుడు ఆరోపణలు వచ్చినా నేతలు వెనకేసుకచ్చే వాళ్ళు.. కాలం మారింది కదా..ఇప్పుడు అది కూడా లేదు. డబ్బులు ఇచ్చిన పోస్టింగ్ కు భద్రత లేకుండా పోయింది.మరో అధికారి ఎక్కువ డబ్బులు ఇస్తే ముందు ఇచ్చినవారిని నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టీ కొత్తవారికి పోస్టింగ్స్ ఇస్తున్నారు.అధికారులు పోస్టింగ్ కనీసం రెండేళ్లు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ,నేతల కాసుల కక్కుర్తి పుణ్యమా అని ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క అధికారి రెండేళ్లు చేసిన దాఖలాలు లేవంటే పోలీస్ శాఖ పరిస్థితి ఎంతలా దిగజారింది అనే విషయాన్ని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పోలీస్ శాఖలో అధికారులకు భవిష్యత్ భద్రత లేకుండ పోవడంతో పోస్టింగ్ చేయడానికి కొంతమంది అధికారులకు ఆసక్తి చూపడం లేదు..పోస్టింగ్స్ కోసం నేతల చుట్టూ తిరగడం,అధికారుల అడుగులకు మడుగులు ఒత్తడం కన్నా లూప్ లైన్ లో ప్రాధాన్యత లేని పోస్ట్ లో ఉండటమే మంచిదని అధికారులు భావిస్తున్నట్లు సమాచరం... నేతలు, అధికారులు మారితే తమ తలరాత మారుతుందని తెలుసుకున్న అధికారులు, పోస్టింగ్‌లు చేసేందుకు ఆసక్తి చూపడం లేదన్నది వాస్తవం.నిలకడలేని ఉద్యోగాలు చేయలేమని పోలీస్ అధికారులు తమ అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో నెలకొన్న పరిస్థితికి అద్దం పడుతుంది.

# వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో

# బిడ్డకు జన్మనిచ్చిన జిల్లా జడ్జి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా జడ్జి జ్యోతిర్మయి సోమవారం పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. సాధారణ కాన్పు ద్వారా మగ బిడ్డ జన్మించాడని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయమూర్తి స్వయంగా ఇక్కడ సేవలు పొందడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొంది అందరికీ ఆదర్శంగా నిలిచారని సీనియర్ కోర్టు ఎజిపి ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు ఆమెకు శుభాకాం క్షలు తెలిపారు. న్యాయమూర్తి జ్యోతిర్మయి వేములవాడ జిల్లా కోర్టులో విధు లు నిర్వహిస్తున్నారు. కాగా, 2023లోనూ ఇదే ఆసుపత్రిలో ఆమె ఆడపిల్లకు జన్మనివ్వడం విశేషం. కాగా, ఈ విషయం తెలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ట్విట్టర్ ద్వారా న్యాయమూర్తి జ్యోతిర్మయికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అనుభవం, నైపుణ్యం కలిగిన వైద్యులు అందుబాటులో ఉంటారని, వారి సేవలు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేశామని మంత్రి పేర్కొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ భూభారతి

## జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు

## 6వేల మంది సర్వేయర్లకు శిక్షణ

## భూసమస్య పరిష్కారానికి ఒక్క రూపాయి

## చెల్లించాల్సిన అవసరం లేదు

## ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి

## 20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లాలోని భూభారతి పైలట్ మండలం సైదాపూర్ లోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అవగాహనా సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా సైదాపూర్ మండలాన్ని పైలట్ గా ఎంపిక చేసామన్నారు. ఇప్పటివరకు ఈ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1600 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. న్యాయపరమైన సమస్యలన్నీ భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు.ధరణిలో చిన్నచిన్న పొరపాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందన్నారు. ఎంతోమంది రైతులు న్యాయస్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు. భూభారతిలో భాగంగా భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోనే సర్వే చేయించి ఆ మ్యాప్ ను పాస్ పుస్తకాలలో అప్లోడ్ చేస్తామ ని వివరించారు. ఈ మ్యాప్ వల్ల భావి తరాలకు ఇబ్బందులు ఉండబోవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 6000 మంది సర్వేయర్లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్టంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వారి సంఖ్యను మొదటి విడతలో 1000కి పెంచుతున్నామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయన్నారు. ప్రతి భూమికి భూధార్ నెంబర్ వస్తుందని తెలిపారు.జూన్ 2 నుండి తహసీల్దార్ స్థాయి అధికారులు ప్రతి గ్రామానికి వస్తారని, భూ సమస్యల దరఖాస్తులు వారికి అందించాలని తెలిపారు. ఒక్క రూపాయి ఫీజు కూడా ఎవరికీ చెల్లించాల్సి న పనిలేదని, శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. దరఖాస్తు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు.నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య తయారు చేసిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామన్నారు. ధరణి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని వివరించారు. ఈ చట్టంలో అప్పీలుకు అవకాశం ఉన్నందున అధికారి న్యాయం చేయలేదని భావిస్తే పై స్థాయి అధికారులకు, సీసీఎల్ఏ కి అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు ఈ చట్టంలో అవకాశం ఉందని, కోర్టుల చుట్టూ తిరగాల్సి న పనిలేదని తెలిపారు. ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఇండ్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ఈ లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. అప్పుల భారం ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా సన్న బియ్యం, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరిజల వికాసం వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పోడు,ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ జూన్ 2న పట్టాలు ఇచ్చే ఏరా ్పట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించామని అన్నారు. సైదాపూర్ మండలంలో సుమారు 30 వేల ఎకరాల భూమి ఉండగా అందులో సుమారు 29వేల ఎకరాల సాగు భూమి ఉందన్నారు. అన్ని రకాల భూము లు ఇక్కడ ఉన్నందున భూభారతి పైలట్ మండలంగా సైదాపూర్ ను ఎంపిక చేసామని తెలిపారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 410 దరఖాస్తులు ఇప్పటికే పరిష్కారం అయ్యాయని అన్నారు. ధరణిలో సవరణలకు వెసులుబాటు లేని కారణంగా అనేక సమస్యలు ఉండేవని తెలిపా రు. జూన్ 2 నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం భూభారతిలో పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించిన ఉత్తర్వులు పట్టదారులకు అందజేశారు.స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు.








# కిక్కిరిసిపోయిన త్రివేణి సంగమం

## 6వ రోజు భక్తుల రాకతో జనసంద్రమైన కాళేశ్వరం

## భక్తుల తాకిడి పెరగడంతో అప్రమత్తమైన అధికాలు

**కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త :** కాళేశ్వర నివాసోవా, కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం"అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు.!!6వ రోజు కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పునీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 6వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.6వ రోజు...పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి. ఈ రోజు పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 6వ రోజైన మంగళవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.

# పెద్ద హనుమాన్ జయంతికి పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేశామని ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా, ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. బందోబస్తుని 4 సెక్టార్స్ గా విభజించి 3 షిఫ్టుల పద్ధతిన విధులు కేటాయించడం జరిగిందిని అన్నారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో పెద్ద హనుమాన్ జయంతి సందర్బంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ..... పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు: ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని, ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలిహనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ, రాములు, ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు రవి ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, వివిధ జిల్లాలకు చెందిన సి.ఐలు, ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

---

# ప్రతి రైతుకు భూ భద్రత కల్పించాలని భూభారతి చట్టం తెచ్చాం

**పకడ్బందీగా భూభారతి చట్టం అమలు చేస్తాం**

**రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



ప్రభాత వార్త-ఎలిగేడు:







భూ సమస్యల వల్ల ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభద్రత కల్పించి భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తెచ్చామని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులు అన్నారు పరిగణలోకి తీసుకొని భూ సమస్యల పరిష్కారం కోసం దేశములోని ఒక ఆదర్శవంతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు పెండింగ్లో ఉన్న సాదా బైనామాలకు భూభారతి చట్టంలో పరిష్కారం చూపమన్నారు గత ప్రభు త్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని విమర్శించారు భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు ఉండే పోరా టాలు చేసిన ఘనత పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావుకి చెందుతుందన్నారు. ఎస్సారెస్పీ ద్వారా 86 83 కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించిన ఘనత విజయ రమణారావు కే చెందుతుంది అన్నారు సుల్తానాబాద్ నుండి పెద్దపల్లి వరకు బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు దేశ భద్రత కోసం రాజకీయాలకతీతంగా మోడీకి మద్దతు ఇస్తే అమెరికా అధ్యక్షుడుతో కుమ్మక్కై యుద్ధాన్ని ఆపేసి భారత దేశ ప్రజలను మోడీ అవమానపరి చాడు అన్నారు అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న మాటను నిలబెట్టుకున్నామని మంత్రి తెలిపారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ 57 వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామన్నారు కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం డాక్టర్ అంబేద్కర్ జయంతి రోజు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చింది అన్నారు ఎలిగేడు మండలాన్ని పైలెట్ మండలంగా ఎం పిక చేసి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు 11 గ్రామాల్లో వెయ్యి దరఖాస్తులు స్వీకరించామని 132 దరఖాస్తులు పరిష్కరించామన్నారు మే 30 వరకు క్షేత్రస్థాయిలో విచారణ చేసి భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ స్థితిలో లేరన్నారు రైతులకు 48 గంటల్లో వరి ధాన్యం డబ్బులు అందేలా చొరవ చూపుతున్న జిల్లా కలెక్టర్ సిబ్బందిని ప్రశంసించారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థా యిలో తెలుసుకొని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు త్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారన్నారు రామ గుండాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మంత్రిని కోరారు అంతర్గామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సింగరేణిలో 17వేల పెండింగ్ లో ఉన్న పట్టాలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జేసీ దాసరి వేణు ఆర్డిఓ గంగయ్య జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ అంతటి అన్నయ్యా గౌడు సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావులతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

---

## నేరాలు-దారుణాలు

### తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుండు రాజమోళి అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా మంగళవారం రోజున కళ్ళు తీయడానికి తాటి చెట్టును ఎక్కే క్రమంలో కొంత దూరం ఎక్కగానే మోకు జారీ క్రింద పడగా నడుముకి కాళ్లకు చేతులకు గాయాలు అవ్వడం జరిగింది. నడుముకి బలంగా దెబ్బతలగడం వలన లేవలేని స్థితిలో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించడం జరిగిందని పెద్దాపూర్ గీత కార్మిక సంఘము అధ్యక్షలు బుర్ర శంకర్ గౌడ్ తెలిపారు.

### పల్సర్ బైక్ టీవీఎస్ ఎక్సెల్ వాహనము ఎదురెదురుగా ఢీ

శంకరపట్నం, ప్రభాతవార్త:

టీవీఎస్ ఎక్సెల్, పల్సర్ బైక్ ఢీ ఒకరికి గాయాలు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన చ్నామదుల సుధాకర్ 60 కూతురు సంధ్యతో మంగళవారం కేశపట్నం నుండి బొమ్మనపల్లికి వెళుతుండగా కరీంపేట గ్రామం ఊరి బయట బ్రిడ్జి మూల మలుపు దగ్గర మొగిలిపాలెం గ్రామానికి చెందిన చిన్నబోయిన రాహుల్ మొగిలిపాలెం నుండి కొండపలకలకు వెళుతుండగా పల్సర్ బైక్, టీవీఎస్ ఎక్సెల్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ఎక్సెల్‌పై ఉన్న సుధాకర్ కు కుడికాలు ఓపెన్ ఫ్రాక్చర్, తలకు బలమైన గాయం తగలడంతో రోడ్డు పై పడ్డాడు. అది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈ ఎం టి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ మతి గోపికృష్ణ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రుని అంబులెన్స్ లో తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది.

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో యువ నాయకులు చిన్నాల సుమన్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ వేడుకలలో పాల్గొని జన్మద్నిన శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్ల సదయ్య గౌడ్, యువ నాయకులు కారంగుల నవీన్, కొల్లూరు మధునయ్య, పరిష కృష్ణమూర్తి, మద్దెల శ్రీనివాస్, సాతూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములు కబ్జా నుండి కాపాడండి

**-రెవెన్యూ మంత్రికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**


ప్రభాతవార్త-ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కబ్జా చేసిన వ్యక్తుల నుండి విడిపించి దేవాలయానికి అప్పుజెప్పాలని కోరుతూ మంగళవారం ముప్పిరి తోట పర్యటనకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు 400 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయానికి ప్రతి కులము నుండి విరాళంగా ఇచ్చిన భూములను రామిడి కుటుంబంలోని కొంతమంది అక్రమంగా కబ్జా చేసి భూమి మాదే అని అంటూ అమ్ముకుంటున్నారని వినతి పత్రంలో సూచించారు సర్వే నెంబర్ 409 లో మూడెకరాల 30 గుంటలు 417లో ఒక ఎకరం 27 గుంటల భూమిని కబ్జా చేశారన్నారు దేవాలయ భూమిని కాపాడి దేవాలయానికి అప్పుజెప్పాలని కోరారు

# ఘనంగా ఆలయ 33వ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల,ప్రభాతవార్త:





కోరుట్ల పట్టణంలో గల శ్రీసాయిరామా దేవాలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయిరామ దేవాలయ 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వివిధ కార్యక్రమాలను అత్యంత కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు విజేత దంపతులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ సాయినాథ నీ కృపాకటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయినాధుని 33వ వార్షికోత్సవాన్ని పురస్క రించుకొని ఆలయంలో అర్చకులు శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇట్టి కార్యక్రమాల లో దేవాలయ అర్చక సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ సాయినాథుని కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, నాయకులు ఆడెపు మధు, ఎంబేరి నాగభూషణం, నేమూరి భూమయ్య, కోటగిరి నాగభూషణం, కిరణ్, వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, తెడ్డు విజయ్, ఆలయ కార్య నిర్వహణ అధికారికి కే కాంతారెడ్డి, రంజిత్, ఆలయ అర్చకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు, యువకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త :



స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల క్రమంలో మంగళవారం కోరుట్లలోని వాసవి కళ్యాణ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ (కరీంనగర్) డాక్టర్లు, సిబ్బంది సమిష్టిగా నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా స్థానిక ప్రజలు హాజరై ఉచితంగా బీపీ, ఈసీజీ, షుగర్ పరీక్షలు, గుండె స్కానింగ్ వంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరగడమే కాకుండా, వారికి అవసరమైన ఆరోగ్య సలహాలు కూడా అందించబడ్డాయి. ప్రజల స్పందన చాలా విశేషంగా ఉండటంతో, ఇలాంటి మరిన్ని ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో నిర్వహించేందుకు ప్రోత్సాహమయ్యింది. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్, ఆరోగ్య సిబ్బంది, మరియు హెల్త్ ఇన్సూరెన్స్ వినియోగదారులందరికీ మన పూర్వక కృతజ్ఞతలను నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ సీవీ చారి, సీనియర్ సేల్స్ మేనేజర్ పర్వతి సురేందర్, ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ మేనేజర్ గజవెల్లి గణేష్, నిర్వాహకులు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్ మంచాల జగన్, మోటూరి రాజు, కటకం వంశీ కృష్ణ, ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించాలని దేశ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారు

భారత్ సురక్ష సమితి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలకు జరిగిన నష్టాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎక్స్ లో చేసిన పోస్ట్‌పై తీవ్రంగా మండిపడ్డారు రాహుల్ గాంధీ బంగారు చెంచాతో పుట్టిన వ్యక్తి అతనికి గ్రౌండ్ రియాలిటీ తెలియకపోవడం దురదృష్టకరం అని అన్నారు. జైశంకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది. అయితే, దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లిందని, దీనివల్ల పాకిస్థాన్ అప్రమత్తమైందని కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ ఆరోపించడం పూర్తిగా నిరాధారమని పేర్కొంది. జైశంకర్‌పై రాహుల్ గాంధీ చేస్తున్నవి అసత్య ఆరోపణలని అని అన్నారు. రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ఎండి శేమియుద్దిన్ పుప్పాల సత్యనారాయణ, బీట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు , నారెండుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, ఆర్ఎస్ఎస్ వీరన్న, బొండుకురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం మెరుగు పర్చాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో కోరుట్ల మండలంలోని ఈఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పైన ఐదు రోజుల శిక్షణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ పిల్లల్లో విషయ పరిజ్ఞానంతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన మెరుగుపరిచి పిల్లల్లో బోధన సామర్థ్యాలు పెంచాలని కోరారు. స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ పిల్లల్లో భావవ్యక్తీకరణ మరియు విష పరిజ్ఞానంపై ఆసక్తికరమైన విధముగా బోధన ఉండాలని మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్, సిరిపురం శ్రీనివాస్, అంకం దామోదర్, గంగుల రణధీర్, అన్నం మహేష్, మాసం చిరంజీవి మరియు కోసరి శేఖర్, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, మన్విత, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## మార్పుకు అనుగుణంగా బోధిద్దాం

మల్లాపూర్ ప్రభాత వార్త:

మల్లాపూర్ మండలంలోని ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని విద్యా విధానంలో మార్పుల కనుగుణంగా నూతన మెలకువలు నేర్చుకొని నూతన విద్యా సంవత్సరానికి సంసిద్ధులు కావాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని 68 మంది ఉపాధ్యాయులు 8 మంది ఆర్పీలు ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రతాప్ ఉపాధ్యాయులు గంగాధర్ భూమేశ్వర్ రాజేందర్ సిఆర్పీలు దేవ రెడ్డి , మహేష్ , విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సురేందర్ రావును పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరన్ రావు తండ్రి గారైన వొద్దినేని సురేందర్ రావు (రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి) బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని అపోలో ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు వారి వెంట గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ అయిలవేణి సాయికుమార్ తదితరులు ఉన్నారు

కోరుట్ల వార్త



## కోరుట్లలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన జువ్వాడి

కోరుట్ల,ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల చుట్టుప్రక్కల ప్రమాదాలలో జరిగినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.

## రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల జాతర

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలం మోహన్ రావు పేట లో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాళ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, శంకర్ గౌడ్, ఎల్లన్న గౌడ్, స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు గుండవేని రాజలింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికెల్లనరేష్, జాగర్ల మహేష్, పత్తిపాక రాజేశం, జాగర్ల రెడ్డి, తుపాకుల ప్రకాష్, గుండవేని గణేష్ గౌడ్, జోగోని లింగం, పత్తిపాక రాజు, పత్తిపాక లక్ష్మీరాజం, ఆది ఎర్ర మల్లయ్య, అంబటి లక్ష్మయ్య, పొన్నం శ్రీనివాస్, సింగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగల భయంతో చిరువ్యాపారులు బేంబేలు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఒక నెలరోజుల వ్యవధి లోనే ముచ్చటగా మూడోసారి దొంగతనం జరిగింది.. ఆదివారం రాత్రి బస్టాండ్ లో గల పాన్ షాప్ నుండి దొంగలు సిగరెట్లు, పాన్ తయారీకి వాడే వస్తువులను ఎత్తుకెళ్లారు.. దాదాపుగా 20 వేల వరకు నష్టం జరిగినట్లు షాప్ యజమాని తెలిపారు.. ఏప్రిల్ నెలలో రేణుక ఎల్లమ్మ గుడివద్ద గల షాప్ నుండి కూలర్ దొంగతనం జరిగింది. అదే ఏరియా లో వుండే టేలలో దొంగతనం జరిగింది.. మామిడిపండ్లు, వడ్ల సీజన్ కావడం తో రోడ్లు ఎప్పుడు రద్దీగానే వున్నా దొంగలు మాత్రం దర్జాగా దోస్తున్నారు. ఉమ్మడి మండలానికి వున్న పోలీస్ స్టేషన్ కి కిలోమీటర్ నుండి 2 కిలోమీటర్ల పరిధిలోనే దొంగలు వారి పనిని దొరుకకుండా కాని స్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెంచాలని చిరువ్యాపారులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్ 19 సెలెక్షన్ లో భాగంగా సమ్మర్ క్యాంపు ను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూక్రీడలు మానసిక ఉల్లాసం శారీరక ధారుడ్యం స్నేహ భావానికి దోహదవడతాయి.విద్య తో పాటు క్రీడలు ముఖ్యమే. పట్టణంలో ఒక్కో జిమ్ 14లక్షలతో పట్టణ నలు వైపులా ఏర్పాటు చేయటం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు తో నాణ్యమైన శిక్షణ,వసతులు.తెలంగాణ రాష్ట్రము లో క్రీడలకు పెద్ద పీట అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెట్టబట్టి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చుక్క నవీన్,మహేంద్రరావు,ప్రభాకర్ రావు,జిల్లా క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ జలపతి,రౌతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా బాధితులకు 20 వేల రూపాయల అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



షార్ట్ సర్క్యూట్ తో ఇల్లుదగ్ధం అయినా కుటుంబనికి సోషల్ మీడియా దాతల సహకారంతో 20వెయ్యిల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు నర్సింహునిపేట గ్రామం, పెగడపల్లి మండలం,జగిత్యాల జిల్లాకు చెందిన అరెల్లి చంద్రమ్మ దుర్గయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిందివారి కుటుంబనికి సాయం చెయ్యాలనే తపనతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి సోషల్ మీడియా లో పోస్ట్ చేసినారు,పోస్ట్ కు స్పందించిన దుబాయ్ ఎల్లాల శ్రీనన్నా సేవా సమితి సభ్యులు మరియు మాజీ సర్పంచ్ లు,వివిధ హోదాలో ఉన్నా అధికారులు, స్నేహితుల సహకారంతో వసులు అయినా 20వెయ్యిల రూపాయలు సామజిక సేవకులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల అరుణ హాస్పిటల్ చేతుల మీదిగా వారి కుటుంబనికి అందచేనారుఈ కార్యక్రమంలో నెరువట్ల రాజశేఖర్, దొమ్మటి కిరణ్, దొమ్మటి ప్రణయ్, కొత్త కళ్యాణ్ మరియు దుబాయ్ ఎల్లాల శ్రీనన్నా సేవా సమితి,కంచు కొమురన్న, చిలుముల రమేష్,లింగన్న, పెద్దిరెడ్డి కిష్టారెడ్డి ,కొమ్మ రాజేశం, సుధాకర్, రాజేష్ లు పాల్గొన్నారు

# పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే


జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకర్ రావు గౌరి శ్రీనివాస్ ఇరువురు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు వొద్ది రామ్మోహన్ రావు ఆనంద్ రావు వేణుగోపాల్ రావు సత్యనారాయణ రావు గాదె శ్రీనివాస్ బత్తిని మహేష్ గుగ్గిళ్ల గంగన్న మల్లేష్ శ్రీపాల్ తిరుపతి తదితరులు ఉన్నారు.

# వానకాలం పంటల పైన అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంను మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్షాకాలంలో పండించే ముఖ్యమైన పంటలు అయిన వరి, ప్రత్తి, అపరాల పంటలైన పెసర, మినుము, కంది పంటల సాగుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు వరి, ప్రత్తి విత్తనాలకి సంబంధించిన ఇతర సందేహాలను గ్రామ రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహించడం జరుగుతుందని రైతులు తమ సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిని పి.జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీర్‌పూర్ విద్యార్థినికి ఘన సన్మానం

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని కే అమూల్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ఉమ్మడి జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచినందుకుగాను తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ మరియు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ ప్రేరణ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. 2024 25 పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు అమూల్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగనభట్ల మూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించడం చాలా అభినందనీయమని విద్యార్థుల తల్లిదండ్రుల కృషి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల , విద్యార్థిని విద్యార్థుల కటోర శ్రమ వలన ఈ విజయం సాధ్యమైంది అని తెలిపారు.

## ఎమ్మెల్యే తన సభ్యత్వ రసీదును చూపాలన్న గుంటి గంగారం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ప్రెస్ మీట్ పెట్టి అనుచిత వాక్యాలు చేసే ముందు మీ సభ్యత రసీదును ప్రెస్ ద్వారా కానీ సోషల్ మీడియా ద్వారా కానీ విడుదల చేసి ప్రెస్ మీట్ పెట్టాలని బాల పెల్లి గ్రామానికి చెందిన జిల్లా బీసీ సంఘం నాయకులు గుంటి గంగారం కోరారు జీవన్ రెడ్డి 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ప్రభుత్వ భూములు ఏ ఒక్క గుంట భూమి కూడా కబ్జాకు కాకుండా చూశారు మీరు వచ్చిన ఐదు ఆరు సంవత్సరాల కాలంలో గ్రామాలలో సిటీలో విలువైన భూములకు మీ అనుచరులకు కట్టబెట్టి చేతులు దులుపుకున్నారు అని జగిత్యాల రూరల్ గ్రామం నర్సింగాపూర్ గ్రామంలోని విలువైన భూములను తన అనుచరులకు కట్టబెట్టి ఏం తెలియనట్టు వదులుకున్నాడు కానీ దాన్ని మళ్ళీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పరం చేశారన్నారు

# జగిత్యాల వార్త

## విత్తనాల ధరలు తగ్గించాలంటూ రైతుల ధర్నా

### ధర్నాలో పాల్గొన్న బిఆర్‌యస్ నాయకులు

రాయికల్ ప్రభాతవార్త :





జిలుగు, జనుము విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, విత్తనాల ధరలను తగ్గించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం ఎదుట మంగళవారం పెద్ద ఎత్తున రైతులు ధర్నా చేపట్టారు.వర్షాకాల సాగు ప్రారంభానికి సమయం సమీపిస్తున్నా,విత్తనాల ధరలు భారంగా మారాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ యస్ పట్టణ మరియు మండల కోర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,“వర్షాకాలం సాగుకు తగిన విత్తనాలు కొనుగోలు చేయడం తప్పనిసరని,కానీ మార్కెట్లో ధరలు భారీగా పెరిగిపోవడం వల్ల మేము నష్టాల్లోకి వెళ్తున్నామని,ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి“ అని డిమాండ్ చేశారు.ధర్నాలో పాల్గొన్న రైతులు రోడ్డుపై కూర్చొని నినాదాలు చేశారు.దీంతో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి.అనంతరం రైతులు మాట్లాడుతూ, “జిలుగు,జనుము విత్తనాల ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలి“అని కోరారు.సంఘటన స్థలానికి వచ్చిన రాయికల్ ఎస్సై సుధీర్ రావు, ఏవో ముక్తేశ్వర్ రైతులతో చర్చించి,ధర్నాను విరమింపజేశారు. అనంతరం రైతులు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి కి,ఏవో కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కుర్మ మల్లారెడ్డి,సుతారి తిరుపతి,నరేందర్ రెడ్డి,భూమేష్,సంజీవ్,రాజు,మహేందర్, ప్రేమ్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయికల్ ఆధ్వర్యంలో పచ్చి రొట్ట ఎరువులను పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరువులు వారి వారి పొలాల్లో చల్లుకోవాలని పచ్చి రొట్ట ఎరువులు విత్తనాలు మొలకెత్తి పూత దశ వచ్చిన తర్వాత భూమిలో కలియ దుండినట్లయితే భూసారం పెరిగి రైతులకు అధిక దిగుబడి ఇచ్చే అవకాశం ఉంటుందని రసాయనిక ఎరువులు వాడినట్లయితే మూడు లేదా నాలుగు రకాల పోషకాలు మాత్రమే అందుతాయని పచ్చిరొట్ట ఎరువులో ఎక్కువ రకాల పోషకాలు ఉండే అవకాశం ఉంటుందని అన్నారు భూసారం పెరగడం వల్ల భూమిని కాపాడుకునే వాళ్ళం అవుతావని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు



# మురికి కాలువల శుభ్రంతో ప్రజల ఆరోగ్యం

**కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలం దృశ్య ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పను లను మంగళవారం పరిశీలించిన కమిషనర్ మో హన్ మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలం దృశ్య చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నందున ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులు చేపట్టడం జరుగు తుందని, ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం సురక్షి తంగా ఉండాలంటే ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలు వడే చెత్తను మురికి కాలువలో వేయవద్దని చెత్త వేసినచో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయి దోమలు వ్యాప్తి చెంది అవి మనకు కుట్టడం వలన అనారోగ్యం పాలవుతు హాస్పిటల్లో ఖర్చు చేయాల్సి వస్తున్నదని ప్రజలు గ్రహించి మురికి కాల్వలో గాని రోడ్లపై గాని చెత్త వేయరాదని తెలిపినారు.



ప్రజలు సహకరిస్తేనే మెట్పల్లి పట్టణం స్వచ్ఛ పట్టణంగా, పరిశుభ్రంగా ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్,

# జర్నలిస్టుల జాతర రజతోత్ససంబరాలు విజయవంతం చేయాలి

**టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త: జర్నలిస్టుల జాతర రజితోత్స వ సంబురాలు అంబరాన్ని తాకేలా అందరం కలిసి జరుపుకుం దామని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు.మెట్ పల్లి పట్టణంలో లో జర్నలిస్టుల జాతర పోస్టర్ ను మంగళవారం స్థానిక జర్నలిస్టుల తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. టీయూడబ్ల్యూజె,టీజేఎఫ్ ఏర్పడి 25 ఏళ్ల పూర్తి అవుతున్నందున, హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్స వ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించిం దని,ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముం దుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తి సందర్భంగా హైదరాబాద్ లో ఖిజర్నలిస్ట్ ల జాతర ఖినిర్వహిస్తున్నామని,



ఈజాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు.ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ,టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల,మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,లక్కం మల్లేష్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



టియూడబ్యూజే హెచ్143 మెటుపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష,కార్యవర్గాన్ని పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో మంగళవారం సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లక్కం మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బెజ్జారపు రఘు నాథ్,కోశాధికారిగా దురిశెట్టి హరీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా నూతన కార్యవర్గాన్ని ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎల్రక్టానిక్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ ఆధ్వర్యంలో ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, కోరుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్,నాయిని శ్రీనివాస్,ఎనుగందుల గోపీ, విజయ్,బిజ్జరపు నవీన్,బందారి శివ,మారుతి,వెంకటేష్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు బదిలీలు సహజం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు**

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త : ఉద్యోగస్తులకు ఎప్పుడో ఒకప్పుడు బదిలీలు సహజమేనని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ ప్రసాద్ కు మంగళవారం సన్మాన కార్యక్రమం సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులు బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ ను అభినందించారు. అందరితో మమేకమై విధులు నిర్వహించడంలో తన ప్రాముఖ్యతను చాటుకున్నాడని కొనియాడారు. బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ మండలం ప్రజలు చాలా మంచివారని చెప్తే విని మనస్తత్వం కలిగినవారని వివరించారు. అనంతరం తాహసిల్దార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల పెద్దచెరువుకు మరమ్మతులు మరచిన అధికారులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వర్షాకాలం సమీపిస్తున్న వెల్లుల్ల పెద్ద చెరువు మరమ్మతులను ఇరిగేషన్ అధికారులు మరచిపోయారని, వెల్లుల్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కంతి హరికుమార్ పేర్కొన్నారు.ఈసందర్భంగా వెల్లుల్ల సహకార సంఘ సభ్యులందరితో కలిసి,చెరువు మరమ్మతుల విషయమై మెట్పల్లి ఆర్డీవో కు మంగళవారం వినతిపత్రం అందచేశారు.అనంతరం హరికుమార్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా శిథిలావస్థకు చేరిన పెద్ద చెరువు ప్రధాన తూము, మినీ తూములను మరమ్మతులు చేసి వాటిని పునరుద్ధరించాలని, గత కొంతకాలంగా సంబంధిత ఎస్సారెస్పీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా చలనం లేదని మండిపడ్డారు.ప్రతి సీజన్ వర్షాకాలంలో భారీగా నీరు వచ్చి చేరిన వరద నీటితో చెరువుకు గండ్లు పడి సమీపంలోని రోడ్లు, పొలాలు కోతకు గురవుతున్నాయని,గతంలో అనుబంధ గ్రామమైన మాసాయిపేట రోడ్డు పూర్తిగా కొట్టుకుపోగా,పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.వందల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించే పెద్ద చెరువు పై స్థానిక మత్స్యకారులు చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్నారని, శిథిలావస్థకు చేరిన చెరువులు, కుంటలను పరిశీలించి యధావిధిగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా.. అధికారుల నుండి స్పందన లేకపోవడం విస్మయం కలిగిస్తుందని అన్నారు.ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన శిథిలావస్థకు చేరిన తూములను పునరుద్ధరించి,పెద్ద చెరువు వరద నీటి ప్రమాదానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో పాలకవర్గ కమిటీ సభ్యులు టేల రాజయ్య, మంచాల జలపతి, ధ్యావని సత్తయ్య,పోచయ్య,చిన్న రాజయ్య, పల్లె చిన్నయ్య, భానుచందర్,బొబ్బిలి శంకర్, ముంజయ, అశోక్,రాజేశ్వర్,నీలి రాజారెడ్డి,విద్యాసాగర్,సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కించగా మొత్తం రూ.95665/సమకూరినట్లు అధికారులు తెలిపారు.ఈసందర్భంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయ మొత్తం రూ.76850/ సమకూరినట్లు,అమ్మవారి హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయము రూ.18815/ మిశ్రమ వెండి 45 గ్రాములు సమకూరినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం.రాజ మొగిలి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్,పి. రవి,గంగాధర్, మేత జమున,తదితరులు పాల్గొనగా..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారని, భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ చేయనైనదని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని ఆదర్శ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మండల స్థాయి ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం మంగళవారం జిల్లా ప్రారంభించినట్లు ఎంఈఓ మధు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి. మధు మాట్లాడుతూ ఈ ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో మౌలిక భాష, గణిత సామర్థ్యాలను పెంపొందింప చేయటానికి కృషి చేయాలని అలాగే శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను తరగతి గది వరకు తీసుకెళ్లి విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధి పెంపొందించే విధంగా నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు అందే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. నేటి కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు. రిసోర్స్ పర్సన్ లు ప్రవీణ్ వెంకటేశ్వరరావు రఘునాథ్ శ్రీధర్ శివకుమార్ కృష్ణంరాజు వేణు విశాల్ , ఎమ్మార్సీ సిబ్బంది కార్తీక్ విజయ్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చెన్నమనేని వికాస్

కథలాపూర్ ప్రభాతవార్త:

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండేటి సురేష్ కుమారుని వివాహ కార్యక్రమంలో వేములవాడ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డా.చెన్నమనేని వికాస్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు, అనంతరం దూలూరు గ్రామంలో నరేడ్ల రవి కుమారున్నీ పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, సీనియర్ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,రాచమడుగు వెంకటేశ్వరావు,ఐద్ది సత్యం, బండ అంజయ్య,గాందారి శ్రీనివాస్,కంటే రాజం,పిడుగు ఆనంద్ రెడ్డి,జిల్లా సత్యం, కాసోజి ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరేడ్ల రవి,తెడ్డు మహేష్,గడ్డం జీవన్,మల్యాల శ్రీకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల వేసవి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పిల్లలు గణితం, ఏఐ టూల్స్ లో వెనుక పడకుండా వినూత్న పద్ధతులలో వారికి అర్థమయ్యేలా బోధన సాగించాలని అన్నారు. నూతన బోధన పద్ధతులు, పిల్లలకు బోధించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు ఫాలో అప్ చేయాలని అన్నారు. పిల్లల గణిత పరిజ్ఞానం పై అధిక దృష్టి సారించాలని, వెనుకబడిన విద్యార్థుల పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని అన్నారు. జిల్లాలోని



ఉపాధ్యాయులకు 5 రోజులపాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ ఉపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దనరావు, సంబంధిత విద్యా శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుడి పై దాడి చేసిన కాంగ్రెస్ నేత పై చర్యలు తీసుకోవాలి

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి

మండలం రాళ్ల పేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు బాలసాని శ్రీనివాస్ పై దాడి చేసిన అధికార పార్టీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి బాధితునికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ముగ్గు పోసిన విషయంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడికి చెప్పకుండా ముగ్గు పోసినందుకు బాలసాని శ్రీనివాస్ పై దాడి చేయడం అమానుషమని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. బాధితునికి జరిగిన అన్యాయంపై ఈ నెల 18న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బాధితునికి న్యాయం చేయకుండా తిరిగి అతని పైనే కౌంటర్ పిటిషన్ తీసుకొని కేసు నమోదు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ నాయకులు దాడులు, దౌర్జన్యాలు చేసిన వారి పై ఫిటీషన్ లు తీసుకోమని



పోలీస్ స్టేషన్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఇకనుండి ఎలాంటి ఫిర్యాదులు చేయమని అన్నారు. గత మూడు రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షి ణాలు చేసిన బాధితునికి న్యాయం జరగడం లేదని, పైగా దాడి చేసిన వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాపోయారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ పై పోలీసులు చర్యలు తీసుకోవాలని లేదంటే బాధితునికి అండగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పడిగేల మానస రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, క్యారం జగత్, చంటి యాదవ్, కురుమ రాజయ్య, అనిల్ రెడ్డి, బొడ్డు శ్రీధర్, అనిల్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులను బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలాంభిస్తూ 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను బానిసలను చేసే విధంగా చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందనిబిఆర్టియు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం 26,000 అమలు చేయాలని తదితర డిమాండ్లతోతంగళ్లపల్లిలో బీడీ కార్మికులతో కలసి ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తొలగించి పెట్టుబడిదారులు, యాజమాన్యాలకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలను చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారులక్షలాది మంది ఆధారపడి జీవనోపాది పొందుతున్న బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు పెట్టి ఈ రోజు ఉపాధి లేకుండా చేసి బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసి కార్మికులను రోడ్డుపాలు చేస్తోందని మండిపడ్డారు. జూలై 9న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సంఘటిత , అసంఘటిత అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ తప్పకుండా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీడీ కార్మికులందరికీ ఎటువంటి నిబంధనలు లేకుండా 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

# డెంగ్యూ వ్యాధి నియంత్రణ పై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

డెంగ్యూ వ్యాధి నియంత్రణ, పారిశుధ్య పనులపై మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా డెంగ్యూ నియంత్రణ తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వర్షాకాలం రానున్నందున డెంగ్యూ రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని సన్నద్దానం కావాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్న ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇళ్లలో ఉన్న నీటిని నిలవలను గుర్తించి మాఫింగ్ చేయాలని, చేపట్టి ప్రతి మంగళ, శుక్ర వారాల్లో డ్రైడే కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం పరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వైద్య సేవ అందించాలని కోరారు. అనుమానం వచ్చిన వారి నుండి రక్త నమోనాల సేకరించి పరీక్ష నిమిత్తం పంపించాలని అన్నారు . డ్రై డే కార్యక్రమం కింద నిలువ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిలువ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, సి హెచ్ ఓ రమేష్ లతోపాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సురేష్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గండి కోట సురేష్ మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మండలములోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన యువకుడు గండికోట సురేష్ ను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ గవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇల్లంతకుంట మండల మాజీ ఎంపిపి వూటుకూరి వెంకటరమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని రైతుల ధర్నా

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని పొత్తూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు మంగళవారం ధర్నా చేశారు. సంఘీభావంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా చేపట్టాలని కోరారు. గన్నీ సంచుల కొరత లేకుండా మరియు లారీలు సక్రమంగా వచ్చేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. గాలివాన, రాళ్ళ వానలు పడుతున్న సందర్భంలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.

## సిరిసిల్ల వార్త

# ఉపకార వేతనాల దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీ ఆఖరు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో!!చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ విద్యార్థులు 202425 వ విద్యా సంవత్సరమునకు ఆన్లైన్ స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 ఆఖరి తేదీ అని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. 2024 25 వ విద్యా సంవత్సరములో కళాశాల స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను ఆన్ లైన్ లో సంబంధిత డిస్ట్రిక్ట్ ఆఫీస్ కి ఫార్వార్డ్ చేయాలని, బ్యాంకు అకౌంట్స్కి ఆదార్ సీడింగ్ చేసుకోమని తెలియజేసి ఆదార్ సీడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ పాస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ స్కాలర్ షిప్ లకై దరఖాస్తులు చేసుకోవాలని, సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు పేర్కొన్నారు

# కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో కేటీఆర్ సేన ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి శిబిరానికి విశేష స్పందన లభించింది అన్నారు. కేటీఆర్ సేన భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో భవానీ ఐ క్లినిక్ !! ఆప్టికల్ వారు 82 మందికి కంటి పరీక్షలు చేయగా 25 మందికి కంటిలో మోతే బిందువులు ఉన్నట్టు గుర్తించారు. మిగతా వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు విజయ్, రాజు ప్రధాన కార్యదర్శి శివ, ఇంచార్జీ ఉమా శంకర్, గ్రామ శాఖ నాయకులు వెంకటేష్, మహిపాల్, అజయ్, ప్రవీణ్, మణి, సీనియర్ నాయకులు అడ్డగట్ల భాస్కర్, కురుమ రాజయ్య, సావనపల్లి బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా!!కోళ్లమద్దిలో పట్టుపురుగుల కేంద్రం పరిశీలగంభీరావుపేట, ప్రభాతవార్త:మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల పరిధిలోని కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రంలోని ఆవరణ, మొక్కలు, బిల్డింగ్ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం కేంద్రం వినియోగంలోకి వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి మరియు చెట్లు అన్యాక్రానంతం కాకుండా చూడాలని సూచించారు. ముందుగా నీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం సన్నద్ధం కావాలని, రైతులకు ఉపయోగపడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి లత, అధికారులు లోకేష్, జగన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### - కార్యకర్తల సమావేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం

వేములవాడ, ప్రభాతవార్త.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. వేములవాడ హరిహర గార్డెన్‌లో మంగళవారం వేములవాడ నియోజక వర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్, కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడపగలుగుతారో వారినే గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకోవాలని, మండల అధ్యక్షులుగా సమష్టి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అందరి కృషి, శ్రమతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, సన్న వడ్లకి 500 బోనస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు 2లక్షల రూపాయల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకు పోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీదేనని అన్నారు. గ్రామ, మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. వేములవాడ ఆలయ అభివృద్ధిలో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే అభివృద్ధి జరుగుతుందని, ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవని, వేములవాడ ఆలయ అభివృద్ధిలో వ్యాపారులను ఇబ్బందులు పెట్టాలనే ఉద్దేశ్యం తమకు లేదని అన్నారు. భక్తుల మనోభావాల మేరకు ఆలయ అభివృద్ధి జరుగుతుందని, దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు.



## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ జాతరను జయప్రదం చేద్దాం

### - రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - హైదరాబాద్ జలవిహార రజతోత్సవ సభకు తరలి రావాలి

### - టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా

వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాల పోస్టర్‌ను రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం యూనియన్ ప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. టిజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 31వ తేదీన 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుంచి జర్నలిస్టు సోదరులు పెద్ద ఎత్తున కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. టియుడబ్ల్యూజె 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ప్రవీణ్ కుమార్, టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టు, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, యూనియన్ సీనియర్ ప్రతినిధులు గర్దాసు ప్రసాద్, పరకాల ప్రవీణ్, ప్రసాద్, తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్‌తోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు సోదరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయడం మాకు తెలుసు

### మాది రాజకీయ కుటుంబం

### ఏకవచనంతో మాట్లాడడం సరికాదు

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాది రాజకీయ కుటుంబం అని నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోత రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే.. మూడు సార్లు ఎంపీ గా ఓటమి. పాలయ్యారని పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ లో అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి ఉన్నారుగాంధీ భవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నాడు సరికాదు అన్నాడుజగిత్యాల అంటేనే నేను అంటే గతం లో పని చేసిన ఎమ్మెల్యేలు.. నేను ఏమి చేయలేదా..రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించాను.. ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్.. చెరువులను నింపే ప్రయత్నం చేయలేదు..భూస్వాములు అని సంబోధిస్తున్నారు.. మేం ఏ అరాచకాలు చేయలేదు.. మమ్మల్ని ఎవరూ చంపలేదు మేం ఊరు విడిచి వెళ్ళలేదుమీడియా ముఖంగా శ్రీనన్న కొడుకు బిజెపి అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని చెప్పలేదా అన్నారు2014 లో నైతికంగా గెలుపు నాదే.. ఏ నాడు అధికారం కోసం పాకులడలేదు అన్నారుఇదే చివరి సారి అని చేపితే గెలిపించారు అన్నారు2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యుడిగా అనుకుని భారీ మెజార్టీ తో గెలిపించారు..జెఎన్టీయూ నాచుపల్లి గుట్టలో.. న్యాక్ టిఆర్ నగర్ గుట్టల్లో పెట్టిండ్లు.. సరైన రోడ్లు కూడా లేవు అన్నారునేను కాపాడిన అని చెబుతున్నారు.. భూములు ఏం కాపాడారో చెప్పాలి అన్నారుసేవ చేసే కుటుంబం నుండి వచ్చాను అభివృద్ధి కోసం వచ్చానన్నారుఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డి ని ఓడగొట్టారు.. నన్ను గెలిపించారు.. జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వాక్యాలు చేస్తున్నారు..నేను అలాంటివి సహించను అన్నారుసహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు.. ప్రజలు ఒప్పుకోరు అని పేర్కొన్నారుఎమ్మెల్యే గా ఓడిపోయిన కూడా ఎంపీ ఎన్నికల్లో ఓటమి పాలైనారు అన్నారురాష్ట్ర, దేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండి.. హుందా తనం కోల్పోవద్దు..ఈ కార్యక్రమంలో కొలుగూరు దామోదర్ రావు,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,గుగ్రాల రాజేందర్ రెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి,గోలి శ్రీనివాస్,కోల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, ముస్కు నారాయణ రెడ్డి,సొల్లు సురేందర్,దాసరి ప్రవీణ్,అల్లే గంగాసాగర్,క్యాదసు నవీన్,ములసపు మహేష్,శ్రీరామ్ భిక్షపతి,శరత్ రావు,ముకీద్,వంశీ బాబు,అజాజ్,, శ్రీనివాస్, రవిశంకర్, శేఖర్,శ్రీకాంత్,అంజన్న,అంజి రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మిస్సింగ్ కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన దేవి చందన అనే అమ్మాయి కనబడడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం జమ్మికుంట పట్టణానికి చెందిన దేవి నర్సింగ్ లాల్ అనే వ్యక్తి గత 15 సంవత్సరాల నుండి రైల్వే ఉద్యోగం చేస్తూ జమ్మికుంటలో నివాసం ఉంటున్నాడని, తనకి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని అందులో తన చిన్న కూతురు అయిన దేవి చందన (25) జమ్మికుంట లోని సాయిరాం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుండగా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అవ్వగా తేదీ 19.5.2025 రోజున తనకి పరీక్ష ఉన్నదని ఇంట్లో చెప్పి కాలేజీ వెళ్లి సాయంత్రం అయిన ఇంటికి రాకపోవడంతో తన బంధువులకి, స్నేహితులకి ఫోన్లు చేయగా ఆచూకీ దొరకలేదని దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## జమ్మికుంట పట్టణ సిఐకి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ సిఐగా నూతనంగా వచ్చిన రామకృష్ణ గౌడ్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, అప్పం మధు యాదవ్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఇటిక్యాల స్వరూప, తోడి రవిచంద్ర రెడ్డి, ఎద్దులపురం పత్తి జనార్ధన్ రెడ్డి, అశోక్, రావుల శ్రీనివాస్, గిరవేణి విజేందర్, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపారాణి, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, ముకుందం సుధాకర్, శ్రీవర్తి అఖిల, పోలు వెంకటేష్, మంచాల రాంబాబు, మురికి మహేష్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండల తహశీల్దార్ గా రజిత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల నూతన తహశీల్ధార్ అంబటి రజితను మంగళవారం



మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి, మాజీ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విధుల్లోకి చేరేందుకు వచ్చిన తహశీల్ధార్ ను డిప్యూటి తహశీల్ధార్ నిజాముద్ధీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి తో పాటు సిబ్బంది స్వాగతం పలికారు.

## పోస్టల్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ ఐఎంఏ భవన్ లో జగిత్యాల ఐఎంఏఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వైద్యుల చే మే 28 వ తేదీన నిర్వహించే ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. హేమంత్,ప్రధాన కార్యదర్శి డా.శ్రీనివాస్, ట్రెజరర్ డా.సుధీర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం సప్తగిరి కాలనీలోని కేజీబీవీలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నుండి సుమారు 100 మంది విద్యార్థినులకు ఈనెల ఆరవ తేదీ నుండి శిక్షణ ఇప్పామన్నారు. సంగీతం, నృత్య ప్రదర్శన, పెయింటింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, ఆర్ట్ క్రాఫ్ట్ వంటి వాటిల్లో కేజీబీవి విద్యార్థినిలు శిక్షణ పొందారని తెలిపారు. 15 రోజులపాటు వీరంతా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆయా రంగాలలో అద్భుత ఫలితాలు చాటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్లో టాపర్లుగా నిలిచిన కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీ విద్యార్థుల యోగ, నృత్యం, ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలియువత,విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలన్నారు.కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,సిఐలు రాము,బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.



# ఫిన్లాండ్ విద్యా పర్యటనలో పారమిత చైర్మన్ ప్రసాదరావు

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

పారమిత,ఎక్స్ ప్లోరికా పాఠశాలల అధినేత డా. ఇ.ప్రసాదరావు ఆధునిక విద్యా వ్యవస్థను పరిశీలించడానికి ఫిన్లాండ్ దేశాన్ని సందర్శిస్తున్నారు. భారత దేశం నుండి వెళ్ళిన 20 మంది సభ్యుల బృందంలో ప్రసాద రావు ఒకరు ఉన్నట్లు ఒక ప్రకటనలో మంగళవారం స్కూల్ డైరెక్టర్లు తెలిపారు.ఈ 20 మంది బృందం మే14 నుండి మే 20 వరకు ఫిన్లాండ్ విద్యా వ్యవస్థను పరిశీలించారు. ఫిన్లాండ్ పరిశోధనాత్మక విధానం ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన విద్యా విధానంగా ఉంది.ఈ 20 మంది భారతీయ విద్యావేత్తలు భారత దేశంలోని వివిధ ప్రాంతాలనుండి ఎంపిక చేయబడ్డారు.విద్యా వేత్తల బృందం ముఖ్యంగా ఫిన్లాండ్ లోని తరగతి గదిలో బోధనా విధానాన్ని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను విద్యా విధానంలో ఎలా ఉపయోగిస్తున్నారనే అంశాలను పరిశీలించారు.ఫిన్లాండ్ లోని విద్యా విధానం భారత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి దగ్గరలో ఉందన్నారు.ముఖ్యంగా ప్రపంచ ప్రమాణాలతో కొనసాగుతున్న ఈ విద్యా విధానాన్ని నాణ్యమైన విద్యను అందించే నిమిత్తం పారమిత,ఎక్స్ ప్లోరికా పాఠశాలలో 202526 విద్యా సంవత్సరంలో ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రసాదరావు తెలిపారు. ఫిన్లాండ్ వెళ్ళిన భారతీయ విద్యావేత్తల బృందంలో పారమిత చైర్మన్ కి చోటు దక్కడం గర్వకారణంగా ఉందని పారమిత పాఠశాలల డైరెక్టర్లు,ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు ఆ ప్రకటనలో తెలిపారు...



# ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌజ్ ఇదే

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండల కేంద్రం లోని మండల పరిషత్ ఆవరణంలో ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌజ్ నిర్మాణం రెడీ అయింది. ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల వ్యయం తో పేదలకు నిర్మించి ఇవ్వబోతున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా హౌజ్ ప్రజల సందర్శనార్థం నిర్మించారు. ఇల్లు చుట్టు కొలత, గదులు వాటి కొలతలతో బాటు హాలు, కిచెన్, బెడ్ రూమ్, అటాచ్ బాత్ రూమ్ వంటి సదుపాయాలు ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌజ్ లో చూడవచ్చు. మండలంనకు చెందిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవటానికి అర్హులై జాబితాలో పేర్లు ఉన్న లబ్దిదారులు వచ్చి ఇల్లు నమూనా నిర్మాణం ఏ విధంగా ఉన్నదో చూసుకోవచ్చు. సింగిల్ బెడ్ రూమ్ అయినప్పటికీ ఇందిరమ్మ ఇల్లు నాణ్యత తో బాటు చూడ ముచ్చటగా ఉన్నది. చూపరులను ఇట్టే ఆకట్టుకునే విధంగా ఉన్నది. నిర్మాణం కూడా తక్కువ సమయంలోనే పూర్తి చేసుకునే విధంగా ఉండటం సామాన్యులను మెప్పించే విధంగా ఇందిరమ్మ ఇల్లు ఉన్నదని నిర్మాణం చూసిన పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే నిజమైన అర్హులకు మాత్రమే ఇళ్లను మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఎకరాల భూమి ఉన్న కాంగ్రెస్ పార్టీ వారిని ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఎంపిక చేశారని వాపోతున్నారు



కరీంనగర్ వార్త

# సబ్సిడీ జీలుగు విత్తనాలు వెంటనే అందించాలి

## బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించాల్సిన జీలుగు విత్తనాలు ఇంక అందుబాటులోకి రాకపోవడం తో రైతులు దిగులు చెందుతూ ఎదురుచూస్తున్నారని బీజేపీ మండల పోలోజు సంతోష్ ఆరోపిస్తున్నారు. మంగళవారం రోజున విలేకరులతో వీరు మాట్లాడుతూ వ్యవసాయ పంట పొలాలల్లో జీలుగు విత్తనాలు చల్లడం ద్వారా ఎరువుగా ఉపయోగ పడటంతో ప్రతి సంవత్సరం యాసంగి వరి కోతల అనంతరం రైతులు ఈ విత్తనాలను చల్లుకుంటారు, కానీ ఈ సంవత్సరం ఇప్పటికే జీలుగు విత్తనాలు చల్లాల్సి ఉండగా ఒకవైపు వర్షాకాలం ప్రారంభం కావొస్తుంది. అయినా రైతులకు విత్తనాలు అందించడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే రైతులకు జీలుగు విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ డిమాండ్ చేస్తున్నారు.

# ఆటో ఆకలి కేకల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ఈనెల 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల మహాసభ పోస్టర్లను బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మద్దుల రాజేందర్, ఉపాధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షుడు ఆరె రవి, దాసరి ప్రభాకర్,వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# పాపయ్యపల్లిలో వైభవంగా హనుమాన్ శోభయాత్ర

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి గణపతి పూజ, పుణ్యా వచనం, కల్వ పూజ నిర్వహించి హనుమాన్ స్వామివారిని రథంపై ప్రతిష్టించి గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో శోభ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ పాపయ్యపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ అభయాంజనేయ స్వామి శోభయాత్రను నిర్వహించడం జరుగుతుందని, మండల దీక్ష, అర్ధ మండల దీక్ష వేసుకొని ఎంతో నిష్ట నియమాలు పాటిస్తూ కఠోర దీక్ష చేస్తూ ఈ శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పాడిపంటలతో గొడ్డు గోదాతో తులతూగుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు గుండెకారి మధు, నరసింగరావు, శంకర్, హరీష్, మనోహర్ రావు, శివ, రాకేష్, పవన్, నాగరాజు, నరేష్, అనిల్, వినోద్ తో పాటు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయండి..

### బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 22వ తేదిన నిర్వహించే హిందూ ఏక్తాయాత్రను అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు అన్ని వర్గాల ప్రజలు హజరై విజయవంతం చేయాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నేతలు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మన భారతదేశం విశ్వ గురువు స్థానంలో ఉండబోతుందని, ఎందుకంటే మొన్న జరిగిన పల్గామా దాడిని చాలా చాకచాక్యంగా మన ప్రధాని తిప్పికొట్టాడని, మనమందరం కలిసి పాకిస్థాన్ స్మశానంగా మార్చాలని, నాటికి నేటికి భారతదేశాన్ని కాపాడడానికి హనుమాన్ వేశదారణలో ఎవరు ఒకరు వచ్చి మన భారతదేశాన్ని ఎల్లవేళలా కాపాడుతారని ఆయన అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంనరతి బండి సంజయ్ కుమార్ నిర్వహించే ఈ యాత్రలో కేరళ కళాబృందాలు, వివిధ సంస్కృతి కార్యక్రమాలతో వేలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యాత్రలో జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, బిజెపి కార్యకర్తలు, హిందూ బంధువులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## కన్నతల్లిలాంటిది కాంగ్రెస్ పార్టీ..

### 2017 ముందున్న వారికి పదవుల పండుగ..

### జంప్ జలానీలు కష్టపడి పనిచేస్తే.. రానున్న రోజుల్లో భవిష్యత్తు.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ;;

భారతదేశంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖార్గే, రేవంత్ రెడ్డిల నాయకత్వాన్ని సబ్బండ వర్గాల వారు కోరుకుంటున్నారని, పార్టీ రోజు రోజుకు బలోపేతం అవుతుందని, కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి దేశంలో పూర్వ వైభవం రానుందని, పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నేతలు లేనిదే పార్టీ లేదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో సంస్థాగతంగా ఒక తిరుగులేని శక్తిగా మరింత బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్వాహక సన్నాహాక సమావేశాలు ఘనంగా నిర్వహించాయి. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టగా రాష్ట్ర పరిశీలకులుగా కరీంనగర్ జిల్లా పిసిసి పరిశీలకులు, టిపిసిసి జనరల్ సెక్రటరి నమిండ్ల శ్రీనివాస్, పిన్నింటి రఘునాథ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. నాలుగు మండలాల పరిధిలో అన్ని గ్రామాల నుండి ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దేశంలోనే అత్యంత ఘన చరిత్ర కల్గిన పార్టీ అని, నాడు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. 10 ఏళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది.. కాంగ్రెస్ పార్టీయేనని, పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని, ఐక్యతతో అన్ని వర్గాల ప్రజల సహాకారంతో గ్రామస్థాయి నుండి దేశ, రాష్ట్ర రాజదానిల వరకు కష్టించి పనిచేస్తే.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేరుస్తారని ప్రణవ్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ల విలువైన సూచనల మేరకు ప్రతి మండలంలో బ్లాక్ కాంగ్రెస్ మండల, పట్టణ, గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అభ్యర్థనలు తీసుకున్నామని, నాటి నుండి నేటి వరకు సంవత్సరాల తరబడి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ప్రణవ్ బాబు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం కాంగ్రెస్ పార్టీని కష్టసుఖాలలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా జన్మనిచ్చిన తల్లిగా భావించి 2017కు ముందు కాంగ్రెస్ పార్టీలో అలాగే కొనసాగుతూ వస్తున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు రాష్ట్ర, జిల్లా అధిష్టానం పెద్దపీట వేయనున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకుని అధికారం అప్పగించారని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రతిష్ట పెరుగుతుందని పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, పిన్నింటి రఘునాథ్‌రెడ్డిలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న కాలంలో దేశవ్యాప్తంగా మరింత భవిష్యత్తు రాబోతున్నదని, పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాలికి ముళ్లు ఇరుగుతే పంటితో పీకేస్తామని పరిశీలకలు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ మధ్యకాలంలో పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లి వచ్చిన జంప్ జలానీలకు మరింత కష్టపడి పార్టీకి సేవచేయవల్సి ఉందని, వారికి భవిష్యత్తులో ప్రదాన్యత ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. రేపు జరగబోయే మండల, గ్రామ శాఖల అన్ని హోదాలలోని పదవులను కష్టించి పనిచేసిన వారికే దక్కుతాయని ఇందులో ఎలాంటి సందేహంలేదని కాంగ్రెస్ నేతలు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, సుంకరి రమేష్, ఎర్రం సతీష్ రెడ్డి, తోట స్వప్న, బొంగోని వీరన్న, రాజేశ్వర్‌రావు, నాగరాజు, శ్యాం, మహ్మద్ సజ్జు, నాగేందర్, సదానందం, పూదరి రేణుక శివకుమార్, దిడ్డి రామ్మోహన్, కొల్లూరి కిరణ్, తిరుపతి శ్రీనివాస్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ ల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని టిఎస్‌ఎస్పీ టీం లీడర్ అక్రమ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ క్యాండిడేట్ క్రాప్స్ అడ్వాన్స్డ్ లీడర్ షిప్ క్యాంప్ లో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ కు సామాన్య ప్రజలతో పాటు చదువుకున్న వారు సైతం బలవుతున్నారని అన్నారు. ఈ మోసాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన ఉండాలని, ఇంటర్నెట్ వాడడం ఒక్కటే కాదని అన్నారు. ఏదైనా అనుమానిత సైబర్ క్రైమ్ ఆక్టివిటీ జరిగినదని గమనిస్తే వెంటనే 1930కు కాల్ చేయాలని, వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. సైబర్ క్రైమ్ లో అనేక రకాలుగా ఉంటాయని, మీకు లాటరీ ద్వారా బహుమతులు వచ్చాయని, ఒక లింకు ఓపెన్ చేయాలని, తద్వారా బ్యాంకు అకౌంట్ లో ఉన్న డబ్బును తీసుకుంటారని, మీ బ్యాంక్ అకౌంట్ నెంబర్ కు ఆధార్ కార్డు లింక్ చేస్తామని, ఓటీపి చెప్పాలని అంటారని అన్నారు. కాగా అవగాహన సదస్సు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారి ప్రత్యేక టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కమాండెంట్ లెఫ్ట్ నెంట్ కల్నల్ ఏకే జయంత, కిట్స్ ఎన్.సి.సి అధికారి మేజర్ డాక్టర్ కే. రవీంద్ర బాబు, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, సుబేదార్ సూర్య ప్రసాద్, వివిధ ఎన్.సి.సి అధికారులు, క్యాడేట్లు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## దళితుల పై వివక్ష ఎందుకు....??

### -- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

వీణవంక, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ దళిత ప్రజల ఆవేదనలు, నిరసనలు దళిత బంధు కోసం ఉద్యమాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దళితుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న రెండో విడత నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి సమయం దొరకడం లేదా అని తీవ్రంగా విమర్శించారు. యూనిట్లు పెట్టుకొని దళితులు సకాలంలో రెండో విడత రాక అప్పుల పాలు అయ్యారని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆర్థికంగా నష్టపోయారని, కొటేషన్ల పేరిట దళారులు కోట్ల రూపాయలను గతంలో దండుకున్నారని, నేరుగా దళితుల అకౌంట్ల పై ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తివేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దళితుల పక్షాన వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

## చిన్న జీయర్ స్వామికి ఘన స్వాగతం పలకాలి

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ఆవిర్భావ కార్యక్రమానికి విచ్చేస్తున్న శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామికి హుజురాబాద్ ప్రజలు ఘనంగా స్వాగతం పలకాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హుజురాబాద్ పట్టణ పాతవాడలో ఉన్న సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి కార్యక్రమాలను పరిశీలించి ధర్మకర్తలను మిగిలిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు చిన్న జీయర్ స్వామి హుజురాబాద్ సీతారామచంద్ర స్వామి ఆలయానికి రానున్నారని అన్నారు. చిన్న జీయర్ స్వామివారి పుణ్యదర్శనం హుజురాబాద్ కి ఒక మహాశుభసంధర్భమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. స్వామి వారి రాక సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్న సందర్భంగా పట్టణంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకించి మున్సిపల్ కమిషనర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని వారికి సూచించారు. స్వామివారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు రావడం నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, వైద్యం వంటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎలక్ట్రిక్ డీఈ లక్ష్మారెడ్డి, ఏడి, ఏఈ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పూర్ణచందర్, ముత్యం రాజు, ముక్క రమేష్, ఆలయ ధర్మకర్త క్యాస చక్రధర్, అర్చకులు చెరుకుపల్లి శ్రీధర్ ఆచార్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

-28న తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జూన్2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమకారులకు సిఎం రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని అన్నారు. ఈ నెల 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు, నాయకురాల్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బింగి రాజు, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, జిల్లా అధ్యక్షురాలు దబ్బెడ చంద్రకళ, రాష్ట్ర కార్యదర్శి అనుముల కళావతి, లలిత ఠాగూర్, కర్నాటి సీత, వివిధ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, దామ సదయ్య, రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం ఆర్గనైజర్ డాక్టర్ చర్లపల్లి సురేష్ గౌడ్, పలకల నరసింహారెడ్డి, బూర్ల ధనుంజయ్, గర్రెపల్లి సుధాకర్, మూల మల్లేశం, ముప్పాల కృష్ణ, కలవైన బాలమల్లు, మల్యాల శంకర్, రాజ్వీర్ గౌడ్, పత్తి తిరుపతి రెడ్డి, పుప్పాల శ్రీనివాస్, కాల్వల శంకర్, ఎండి.కతీజ, మద్దెల సంజీవ్, దామరపు వేణుగోపాల్, యాదగిరి ఓదెలు, గర్రెపల్లి రాజు, కలవల నాగరాజు, నగరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి తెల్లవారు జామున చందనోత్సవం పూజ చేపట్టారు.స్వామి వారికి హనుమాన్ మాలదారులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామంలో పలు వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద మహాధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:

పాలకుర్తి మండలం బసంత్ నగర్ టోల్ ప్లాజా వద్ద లారీ యజమానులు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యాజమానులు మాట్లాడుతూ 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న లారీలకు ఎలాంటి టోల్ వసూలు చేయవద్దంటూ హెచ్‌కెఆర్ యజమాన్యంను డిమాండ్ చేశారు. 12 ఏళ్ల నుంచి నిరంతరం టోల్ వసూలు చేస్తున్న హెచ్‌కెఆర్ యజమాన్యం హైవేపై కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. టోల్ వసూలు మాఫీ చేయకుంటే నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు, గ్రీనరీ, ఆంబులెన్స్, రెస్ట్ రూమ్స్, మెడికల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బయ్యపు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, రామగుండం లారీ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఈఈటి ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

డీఈఈటి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ) ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో!! డీ.ఈ.ఈ.టి పని తీరు పై సంబంధిత అధికారులతో!! జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,!! నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించే పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలకు నిరుద్యోగులకు వారధిగా పనిచేసేందుకు ప్రభుత్వం డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ను ఏర్పాటు చేసిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం పై 1810 మంది యువత ఉపాధి అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పొందేందుకు డీ.ఈ.ఈ.టి చాలా ఉపయోగపడుతుందని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఇందులో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డీఈఈటీ పట్ల విస్తృత ప్రచారం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీఈఈటి ప్లాట్ ఫారం ద్వారా యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని, వారి నైపుణ్యాల ఆధారంగా అర్హత గల ఉద్యోగాన్ని , నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణ సంస్థల సమాచారాన్ని , విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అప్రెంటిషిప్ లకు సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు.

## ఉద్యోగుల నూతన బదిలీ విధానాన్ని రద్దు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఉద్యోగుల నూతన బదిలీ విధానాన్ని సింగరేణి యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్‌టియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఇటీవల ఇచ్చిన నూతన బదిలీ విధానం ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, మానసిక ఆవేదనకు గురిచేస్తూ నష్టం వాటిల్లేలా ఉందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఈ సర్క్యూలర్‌ను రద్దు చేయాలని సంస్థ సిఅండ్ఎండికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ వినతి కూడా అందజేశారని తెలిపారు. కార్మికులకు సులభతరంగా ఉండే బదిలీ విధానాన్ని కొనసాగించాలి గానీ ఇలా సర్క్యులర్ లో ఇచ్చిన విధంగా సర్వీస్ నిబంధనలు పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురిచేయరాదని అన్నారు. సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను సంప్రదించకుండా ఇటువంటి సర్క్యూలర్లను విడుదల చేయడం వల్ల సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు ఒత్తిడిల్కోనె బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత మీద ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. మరోసారి ఆలోచించి ఇచ్చిన సర్క్యూలర్‌ను వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ధర్మపురి, దాసు, గడ్డం కృష్ణ, శ్రీనివాస్, రమేష్, ఎ.శ్రీనివాస్, ఆంజనేయులు, గడ్డం వెంకటేశ్వర్లు, బర్ల మనోహర్, సదానందం, రమేష్, రవి, రామస్వామి, కుమారస్వామి, సుమన్ తదితరులున్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యున్కెటెడ్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల్లో ఉన్న కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యున్కెటెడ్ ఫోరం నాయకులు భూమల్ల చందర్, నాంసాని శంకర్, చిలుక శంకర్, ఈ భూమయ్య, ఆర్ రాజ మల్లయ్య, గిట్ల లక్ష్మారెడ్డి, ఎండి జమీల్, సిహెచ్ సత్యం, ఏ శ్రీనివాస్, వెంకటేష్, దండ రాఘవరెడ్డి, సమ్మిరెడ్డి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సెక్షన్లపై నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరే ఆర్జీ 1 ఏరియాలోని వివిధ కాంట్రాక్టు కార్మికుల సెక్షన్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం డిమాండ్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలు 4 లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా చేశారని అన్నారు. ఇవి అమలు అయితే కార్మికులు యాజమానులకు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. వీటిని అడ్డుకోవడానికే ఈ నిరసనలు తెలిపామని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎం.సారయ్య, నాయకులు రాజు, మధు, రాజేందర్, రాజయ్య, అంజి, ఆనంద్, చారి, ఖాళీ, ఆదిలక్ష్మీ, ఇంద్ర, కోమలత, రోజా, కుమార్, మరియమ్మ, వసంత, శాంతి, కోమల, దీక్ష కుమారీ, రాజేశ్వరీ, కార్తీక్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్లకార్డ్స్‌తో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసి, యాజమానులకు లాభం చేసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయరాదని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వెంకట స్వామి, మండల కార్యదర్శి బొంకూరి సాగర్, చింతల మరియా, కుక్క అన్వేష్, లక్ష్మి, కాంపెల్లి దేవమ్మ, బొంకురి శంకర్, పూణేష్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలంలో 38 మంది కళ్యాణ లక్ష్మి ్మ లబ్ధిదారులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెక్కులను అందజేశారు,ఈ కార్యక్రమంలో మల్యాల తహసిల్దార్ మునిందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి ,వెల్మ లక్ష్మారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి, తొట్ల చంద్రశేఖర్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణచారి, సంత ప్రకాష్ రెడ్డి, కనకట్ల జలంధర్ ,స్వామి రెడ్డి , నేరెళ్ల సతీష్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్ , నక్కా అనిల్, ముప్పారపు సాగర్, బివి రమణ, కిషన్ రెడ్డి , వెంకటేష్, కట్కం వినయ్, శ్రీ కోటి శ్రీకాంత్, ఎండి ఇమామ్, ప్రసాద్, చెట్పల్లి, నరేష్ ,మల్లయ్య, మరాఠి గంగారెడ్డి, దిండు ప్రవీణ్ ,రామగిరి మురళి , నాయక్ శ్రీకాంత్,సాయి పాల్గొన్నారు.



# గీర్వాణిలో వేసవి ఉచిత యోగ, భగవద్గీత శిక్షణ శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయం ఆవరణలో వేసవి కాల ఉచిత యోగ భగవద్గీత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు కార్యక్రమ నిర్వాహకులు, పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ఉచిత యోగ భగవద్గీత శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమ బోద కులు శ్రీ ఆచార్య ప్రేమ్ సహన్ (సత్తినేని శ్రీనివాస్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కొండ గంగయ్య మాట్లా డుతూ నేటి కాలంలో విద్యార్థులు పెడ ధోరణులు అవలంబిస్తున్నారని అన్నారు వారికి నైతిక విలువల గురించి, భగవద్గీత, మన సంస్కృతి సంప్ర దాయాల గురించి నేర్పించాలనే గట్టి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు కూడా సహకరించి పిల్లలందరికీ నేర్పించాలనే ఉత్సాహంతోపంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంపు

## -రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎంవిటిసి నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షి ంచారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ సురేష్, హెచ్ఆర్డి విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు,

# సెల్‌ఫోన్ పోగొట్టుకున్న భక్తుడికి అందజేత

మల్యాల, ప్రభాతవార్త:



కొండగట్టు దేవస్థానంకు దర్శనం నిమిత్తం వచ్చిన భక్తుడు తన సెల్ ఫోన్‌ను ఎక్కడో పోగొట్టుకోగా, అక్కడే అవుట్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి సమాచారం అందించగా, అట్టి ఒప్పో సెల్‌ఫోన్ గురించి గాలిం చగా,కొత్త కోనేరు వద్ద సెక్యూరిటీ గార్డ్‌కి కనిపించింది, దీంతో మంగళ వారం సూర్యాపేట జిల్లాకు చెందిన లక్షీ ్మనారాయణ అనే భక్తుడు కి అట్టి సెల్ ఫోన్ అందజేసినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు

# తభిత ఆశ్రమ నిరుపేద మహిళ వివాహ మహోత్సవం

## -పెళ్లి కూతురిని చేసి బట్టలు పెట్టిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తబిత ఆశ్రమంలో నివసిస్తున్న నిరుపేద మహిళకు జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి గ్రామానికి చెందిన రాజేష్‌తో ఇటీవలే ఆశ్రమ నిర్వాహకులు వివాహ నిశ్చయించారు. ఆశ్రమంలో నివసిస్తున్న మహిళకు ఆశ్రమమే అండగా నిలిచి, ఆమెకు పునర్జీవనానికి మార్గం వేయడంలో ముందుండడం హృదయాన్ని హత్తుకునే విధంగా ఉంది. 21.05.25 శుక్రవారం పెద్దపల్లిలోని శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో వివాహం జరుగుతుండగా, ఆశ్రమంలో వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై పెళ్లికూతురిగా ముస్తాబవుతున్న మానసకి ప్రత్యేకంగా కొత్త వస్త్రాలు (బట్టలు) అందించి, ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఈ సమాజంలో నిరుపేదలకు అండగా ఉండటమే నిజమైన సేవ అన్నారు. ఈ సందర్భంగా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న మానస కి భవిష్యత్తులో అండగా ఉంటానని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు, వివాహాన్ని నిర్వహించిన మిత్రవర్గం, బంధుమిత్రులందరిని కందుల సంధ్యారాణి ప్రత్యేకంగా అభినందించారు.



# చొప్పదండి వార్త



# సరస్వతి పుష్కరాల్లో ఎమ్మెల్యే పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో దక్షి ణ ప్రయాగగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంఘంలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు పుష్కర స్థానాన్ని కుటుంబ సభ్యులతో ఆచరించి ఆలయంలో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దర్శనాలను చేసుకున్నారు సాంప్రదాయబద్ధంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుష్కర స్థానాలు ఆచరించడం వల్ల మానసిక తృప్తి సంతోషం మంచి జరుగుతుందని అన్నారు ఆధ్యాత్మిక చింతనను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని సూచించారు చొప్పదండి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# శ్రీవారి సేవలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపుమేరకు శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు 12 మంది బృందంగా గత ఏడు రోజులుగా శ్రీవారి సేవలో పాల్గొని విశిష్ట సేవలను అందించారు అనంతరం చొప్పదండికి తిరుగు ప్రయాణం అయ్యారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు గుర్రం జయప్రద గుర్రం విజయలక్షి ్మ గుర్రం పద్మ శ్రీనివాస్ రెడ్డి గుర్రం కవిత జగన్నాథ్ రెడ్డి కళ్లెం స్వప్న పాక మీనాక్షి లోక సునంద గడ్డం లత గడ్డం వెంకటరమణ కళ్లెం అనూష తదితరులు పాల్గొన్నారు

# పోలాండ్ తెలుగు అసోసియేషన్ చొరవతో స్వదేశానికి రానున్న మృతదేహం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ (29) అనే యువకుడు జీవనోపాధికై పోలాండ్ దేశం వెళ్లగా , ఈ నెల 12న ఆయన నడుచుకుంటూ డ్యూటీకి వెళ్తుండగా కారు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడుఅయితే మనోజ్ మృతదేహం స్వగ్రామం చేరడానికి ఆలస్యం జరిగే అవకాశం ఉండడంతో పోలాండ్ దేశంలో ఉన్న తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను అక్కల కార్యదర్శి శైలేంద్ర గంగుల పోలాండ్‌లోని భారత రాయబార కార్యాలయంతోపాటు స్థానిక పోలీస్ విభాగంతో ఆసుపత్రి విమాన సంస్థలను సమన్వయం చేస్తూ మృతదేహాన్ని తక్షణమే భారత్ కు పంపించేందుకు కృషి చేశారు, కాగా ఈ మేరకు మనోజ్ మృతదేహం ఈనెల 21 న బుధవారం స్వగ్ర్రామ మల్యాల కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ట్లు మనోజ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది, తమ కుమారుడి పార్థివ దేహం పంపించేందుకు పాటుపడిన పొలాండు తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను కార్యదర్శి లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,

# వేములవాడ వార్త

## ప్రజల అభీష్టం మేరకు ముంబైకి లహరి ఎసి స్లీపర్ బస్సు సర్వీసు

- రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- వేములవాడ నుంచి ముంబాయి వెళ్లే ఎసి స్లీపర్ బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రజల అభీష్టం మేరకు ముంబైకు లహరి స్లీపర్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఎసి బస్సులను రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు మే 20 నుంచి వేములవాడ నుంచి ముంబై వెళ్లేందుకు ఎసి స్లీపర్ బస్సు లహరి సర్వీసులను ప్రారంభిస్తున్నామని అన్నారు. 2 లహరి సర్వీస్ ఎసి బస్సులను ముంబై సర్వీస్ నిమిత్తం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12.30 గంటలకు వేములవాడ నుంచి బయటు లేరి తెల్లారి ఉదయం 4.45గంటలకు ముంబైకి చేరుకుంటుంది. అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి బయలు దేరి మరుసటి రోజు ఉదయం 5గంటలకు వేములవాడకు చేరుకుంటుందని తెలి పారు. ప్రతి రోజూ ముంబై నగరానికి అప్ అండ్ డౌన్ సర్వీస్ నడుస్తుందని తెలిపారు. లహరి బస్సు సర్వీస్‌లో 22 సీట్స్, 20 స్లీపర్ బెర్తులు ఉన్నాయని, ప్రతి సీటుకు ఛారింగ్ పాయింట్, ఎసి అడ్జెస్ట్ మెంట్ సౌకర్యం ఉందని, వైఫై సౌకర్యం బస్సులో కల్పించామని, సిసి కెమెరాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకు పెద్దలకు స్లీపర్ బెర్త్‌కు 2వేల రూపాయలు, సీటు 15వందల రూపాయలకు, పిల్లలకు బెర్త్ 1600, సీట్ 1230 రూపాయలకు టికెట్ ఉంటుందని, పట్టణ వాసులు ఈ సర్వీసును వినియోగించుకోవాలని మంత్రి కోరారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణంతోపాటు ఈ పథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని, ఆర్టీసీలో కొత్తగా నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బిగితే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ రీజనల్ మెనేజర్లు, డిపో మెనేజర్లు, ప్రజలు, ప్రయాణికులు, సంబంధిత అధికారులున్నారు.

## నష్ట పరిహారం చెల్లించకుండా చేపట్టిన పనులను అడ్డుకున్న రైతు

రుద్రంగి ప్రభాతవార్త:



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లో భాగంగా చేపట్టిన కాలువ నిర్మాణ పనుల్లో తనకు భూ నష్ట పరిహారం చెల్లించకుండానే అధికారులు దౌర్జన్యంగా పనులు చేస్తున్నారని ఆరోపిస్తూ రుద్రంగి మండల కేంద్రానికి చెందిన రైతు దయ్యాల నర్సయ్య కాలువలో కూర్చొని నిర్మాణ పనులని అడ్డుకున్నారు. 333 సర్వే నంబర్లో తనకు గల 20 గుంటల భూమిని అధికారులు ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా భూమి నష్టపరిహారం చెల్లించకుండా కాలువ పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న జీవనాధారమైన భూమిని కోల్పోతున్నందున చట్ట ప్రకారం నష్ట పరిహారం అడిగే హక్కు తనకుందని తగు నష్టపరిహారం అందించిన తరువాతే కాలువ పనులు చేయాలని రైతు తన బాధను మీడియాతో మొరపెట్టుకున్నాడు.

## ఒక్కరి దూరం.. ఇద్దరిని చేరువ చేసింది !

- కొలనూర్‌లో అన్నదమ్ముల ఆత్మీయ కలయిక

కొనరావుపేట, ప్రభాతవార్త.

మానవ సంబంధాలలో ప్రేమకు, రక్త బంధానికి ఎటువంటి పరిమితులు లేవని నిరూపించిన ఘటన కొలనూర్ గ్రామంలో జరిగింది. చిన్న చిన్న అభిప్రాయ బేధాలతో పలకరింపులకు దూరమైన సొంత అన్నదమ్ములను బంధువు మరణం కలిపింది. వివరాల్లోకి వెళ్తే... కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మామిండ్ల నాగయ్య, మామిండ్ల రామయ్య సొంత అన్నదమ్ములు. ఇద్దరికీ 64 సంవత్సరాలకు పైగా వయస్సు ఉంటుంది. చిన్న చిన్న అభిప్రాయ బేధాల వల్ల, ఒకే గ్రామంలో ఉంటున్న దశాబ్ద కాలంగా ఒకరికొకరు మాట్లాడుకోవడం లేదు. వృద్ధాప్యానికి చేరువైన రక్తం పంచుకొని పుట్టిన అన్నదమ్ములు మాట్లాడుకోక పోవడం మామిండ్ల నాగయ్య కుమారుడు శ్రీనివాస్‌ను కలిచివేసింది. ఎలాగైనా ఇద్దరిని కలపాలని శ్రీనివాస్ ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ సఫలం కాలేకపోయారు. ఇది ఇలా ఉండగా మామిండ్ల నాగయ్య-రామయ్యల మేనల్లుడు కూన తిరుపతి నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈ నెల 18న పిట్టకు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంకు మామిండ్ల నాగయ్య, మామిండ్ల రామయ్యలు ఇద్దరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖచ్చితంగా ఇద్దరినీ కలపాలని మామిండ్ల శ్రీనివాస్ భావించారు. సోదరులు మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, మామిండ్ల రాజు, తిరుపతి, ఇతర బంధువులకు చెప్పడంతో వారు సహకారం అందించారు. మామిండ్ల నాగయ్య



రామయ్యలు ఇద్దరినీ ఒక చెంతకు చేర్చి బంధాల ప్రాధాన్యత వివరించారు. ఇద్దరూ చెమర్చిన కళ్లతో ఆలింగనం చేసుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కూన తిరుపతి మరణం తిరిగి కలిపిన బంధం అంటూ ఇరువురి కలయికను బంధువులు సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సంఘటన కుటుంబ ఐక్యతకు ప్రతీకగా సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశం అయ్యింది.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు సహాయం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నేవూరి నర్సయ్య పద్మ దంపతుల కుమార్తె నవీన వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం గంగనర్సయ్య పుస్తె మట్టెలు పట్టు వస్త్రాలు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. నేవూరి నర్సయ్యది నిరుపేద కుటుంబమని, అతను తన కుమార్తె వివాహానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని దాదాపు రూ. 25 వేల విలువగల పుస్తె మట్టెలను పట్టు వస్త్రాలను అందజేసి నవీన వివాహానికి అండగా నిలిచారని అన్నారు. ఎర్రం గంగానర్సయ్య గతంలో ఎన్ఆర్ఐ గా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని గుర్తు చేశారు.

## నిరుపేదల సొంతింటి కలను సకారం చేస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, మే 20: ప్రభాతవార్త:

పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం సకారం చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం చందుర్తి మండలం లో రెండో విడత క్రింద 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరు పేదలను గుర్తించి మొదటి విడత లో చందుర్తి మండలంలో 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మొదటి విడతలో కొత్తపేట గ్రామంలో 17 ఇందిరమ్మ గృహాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను వంచనకు గురి చేశారని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్లకు 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి కలను రేవంత్ సర్కారు నెరవేరుస్తుందన్నారు,400 చదరపు ఫీట్లనుంచి 600 చదరపు ఫీట్ల నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో లక్ష రూపాయల, గోడల దశలో లక్షా 25





వేల, స్లాబ్ దశలో లక్షా 75 వేలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముంబాయి బస్ కు చందుర్తిలో స్వాగతం

చందుర్తి మే 20 ప్రభాతవార్త:

వేములవాడ నుండి చందుర్తి, రుద్రంగి,కోరుట్ల మీదుగా ముంబాయి కి లహరి స్లీపర్ కోచ్ లగ్జరీ బస్సు ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించగా ఈ బస్సు కు చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు, ఆర్టీసీ బస్సును ప్రారంభించి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బస్సులో ప్రయాణం చేశారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముంబైలో నివాసం ఉంటున్న తెలుగు ప్రజల కోరిక మేరకే ఈ బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ బస్సును వినియోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్, పొద్దుపొడువు లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు పులి సత్యం గౌడ్,గొట్టే ప్రభాకర్, ఇందూరి మాదు, ధర్మపురి శ్రీనివాస్, ద ది శ్రీనివాస్ రెడ్డి, సంతపురి బాలు, ఎగోలపు శ్రీనివాస్, ఫోన్ చెట్టి శంకర్, మట్టిమల రవి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం..

**చీకటి పాలనకు వాళ్ల మాటలే నిదర్శనం**

**తీరు మార్చుకోకపోతే సరైన రీతిలో బుద్ధి చెప్తాం**

**-పూదరి సత్యనారాయణ గౌడ్**

రామగిరి ప్రభాతవార్త:



కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందని అత్యుత్సాహం చూపిస్తూ అవాకులు, చెవాకులు పేలడం మానుకోవాలని రామగిరి బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేణి కుమార్ యాదవ్‌లు హెచ్చరించారు. మంగళవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో మళ్ళీ చీకటి పాలన కొనసాగుతోందని అందుకు రామగిరి కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన సభ్యత లేని మాటలే నిదర్శనమన్నారు. మీ నాయకుని ప్రాపకం కోసం మానాయకున్ని అప్రజాస్వామిక పదాలతో దూషిస్తే మేము అదే భాష వాడుతామని హెచ్చరించారు. మేడలో కండువా వేయటం, మీ ఇంట్లో ప్రజాదర్బార్ పెడతాం, మీ ఇంటికి గాజులు పంపిస్తాం అంటే చూస్తూ ఊర్కోమని మీ ఇద్దరు నాయకులైన అన్నద మ్ములకు మేము గాజులు వేయగలం, కండువాలు వేయగలం, దన్వాడాలో ప్రగతిభవన్ గా మార్చాగలమణి హెచ్చరించారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలను మంథని పోలీసులు చేష్టలుడిగి చూస్తున్నారని, సింగరేణి దళిత అధికారుల మీద దాడులు చేసినా కేసులు నమోదు చేయలేని దుస్థితిలో ఉన్నారన్నారు. సరస్వతి పుష్కరాల సందర్బంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ప్రోటోకాల్ ఉల్లాంఘించడాన్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన మంత్రి శ్రీధర్ బాబు తన బానిసలతో ఎదురుదాడి చేయించడం సిగ్గుచేటన్నారు. మంథనిలో ప్రజాస్వామ్యం ఖునీ అవుతోందని అందుకే మరో ప్రజాస్వామ్య పోరాటానికి మా నాయకుడు పుట్ట మధు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. బాహుబలిలో కట్టప్పల్లా బానిస బతుకులు బతికితే బతకండి కానీ మీరేం మాట్లాడుతున్నారో గుర్తెరిగి మాట్లాడాలని లేదంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆరెస్ నాయకులు కాపురబోయిన భాస్కర్, ధర్ముల రాజసంపత్ , జగన్నాదుల హరీష్, దామెర శ్రీనివాస్, బొంకురి పోషం, ఆసం తిరుపతి, సల్పాల సదానందం, జాపతి శేఖర్, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రభాకర్ సేవలు చిరస్మరణీయం

## ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్

మంథని ప్రభాతవార్త:

పాస్టర్ వల్లూరి ప్రభాకర్ సేవలు చిరస్మరణీయమని ఆయన మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా (ఐఎంఐ) సెక్రటరీ అంకరి కుమార్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో ప్రభాకర్ పాస్టర్ కుటుంబ ఆదరణ కూడిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ పాస్టర్ మంథని నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ కు అధ్యక్షుడిగా సువార్త సహవాస సంఘాల కోశాధికారిగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా ఐఎంఐ మంథని ఫీల్డ్ చైర్మన్ గా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ సేవలు అందించాడని ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా భువనగిరి కరీంనగర్ కాటారం, భూపాలపల్లి గోదావరిఖని పట్టణాల నుండి వచ్చిన పాస్టర్లు సంఘ పెద్దలు ప్రభాకర్ పాస్టర్ చేసిన సేవలను కొనియాడుతూ సాక్ష్యం చెప్పారు.



ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ పాస్టర్ సతీమణి దయామని, కూతురు ప్రజ్వల సునయన, తమ్ముడు వల్లూరి జాన్ ప్రసాద్, చెల్లెల్లు గంటపాక పుష్ప జోసెఫ్, బైరపాక ప్రేమ దేవసహాయం, కొండమడుగు సువర్ణ దినకర్, స్థానిక పాస్టర్ దూడ మహేష్, గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ వాసాల జీవరత్నం, మంథని ఫీల్డ్ చైర్మన్ నల్లభూగ ఆదాము, పాస్టర్లు కంపల్లి దాస్, మంథని మార్క్, రాజ్ కుమార్, రాజేష్, సామెల్, కోటేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత, పద్మజ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలని ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సిఎంపిఎఫ్ లెక్కల చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సిఎంపిఎఫ్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్నలు మాట్లాడారు. సిఎంపిఎఫ్ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు తగిన విధంగా సిఎంపిఎఫ్ పూర్తి వివరాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, ఐ.రాజేశం, ఈ.రామకృష్ణ, జి.మల్లేశం, ఎడ్ల రవి కుమార్, డి.బుచ్చమ్మ, కె.రాజేశ్వర, ఇరుగురాళ్ల గట్టయ్య, విజయలక్ష్మి ్మ, ఎం.ఓదెలు, జి.లింగయ్య, బి.శ్రీనివాస్ తదితరులున్నారు.

# రైల్వే డిపో వద్ద ప్లకార్డులతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా రామగుండం రైల్వే డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డులతో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు నిర్ణయించాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీపరం చేయడం నిలిపి వేయాలని, 2020 విద్యుత్ చట్ట సవరణ రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9వేల రూపాయలు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, ఎన్.బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి రైల్వే కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు తిరుపతి, ఐ.మురళీ, ఎస్.రాజమోళి, బి.సతీష్, బి.శివ నాయక్, బి.రాజు, ఇఫ్తకార్, జి.సతీష్ తదితరులున్నారు.

# సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని రద్దు చేయాలి

సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త:

సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్క్యులర్ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి సింగరేణి జేవిఆర్‌ఓసిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ జేవిఆర్‌ఓసిలో సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా , కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలన్నారు.

# మంథని వార్త



## మంత్రి శ్రీధర్‌బాబుకు సిఎంఓఎఐ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు సింగరేణి అధికారుల సంఘం (సిఎంఓఎఐ) సభ్యులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రిని వారు మాట్లాడుతూ సంఘం సభ్యులు కలిసి విన్నవించారు. ప్రధానమైన వేతన బకాయిల్లో పిఆర్‌పి 2022-23 సంవత్సరపు బకాయిలు చెల్లించాలని, సింగరేణి ఇతర ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటి, ఐఐఎం ఫీజు రీఎంబర్స్మెంట్ అధికారులకు కూడా వర్తింపజేయాలని వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం బిఈసి సెంట్రల్ జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## లేబర్ కోడ్‌ల ప్రతులను దగ్ధం చేసి నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అనేక చట్టాలను సాధించుకోవడం జరిగిందని, ఇందులో 44 కార్మిక చట్టాలు కొనసాగుతుండగా, అందులో 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కుదించి 4 లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు కోడ్లను అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా తహతహలాడుతుందని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి కార్మిక వర్గం ఒక పెద్ద మిలిటెంట్ ఉద్యమాన్ని నడపాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.వెంకన్న, డి.బ్రహ్మానందం, ఈ.నరేష్, బి.అశోక్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, జి.మల్లేశం, బి.బుచ్చమ్మ, ఎడ్ల రవికుమార్, కె.రాజేశ్వరీ, కె.శారద, మేరీ, ఇరుగురాల గట్టయ్య, బి.శ్రీనివాస్, ఓదెలు, లింగయ్య తదితరులున్నారు.

## రైతులు ముందస్తు పంటల సాగుకు సిద్ధం కావాలి

**మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష**

జూలపల్లి, ప్రభాతవార్త:

సాధారణంగా వడగండ్ల వానలు ఏప్రిల్ మాసం నుండి కురుస్తూ ఉంటాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వడగండ్ల వానలను,భారీ వర్షాలను తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా వరి పంట ముందస్తు సాగుకు రైతులు సిద్ధమవ్వాలి. వానాకాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ మూడవ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోసుకోవచ్చు.అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారానికల్లా కోసుకోవచ్చు. మొత్తంగా వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష తెలిపారు.జిల్లాలో ముందస్తు సాగుకు సమయాలు,140 రోజుల అంతకన్నా ఎక్కువ దీర్ఘకాలిక రకాలు - మే 25 నుండి జూన్ 10 వరకు నార్లు పోసుకోవాలి.135 రోజుల పంట కాలం కలిగిన మధ్యకాలిక రకాలు - జూన్ 15 నుండి జూన్ 30 వరకు, 120 రోజుల పంట కాలం కలిగిన స్వల్పకాలిక రకాలు -జూలై 15వ వరకు నార్లు పోసుకోవాలి.కావున రైతులు ముందస్తు నారులు వేసుకుని పంటకాలాన్ని కుదించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం

ధర్మపురి,ప్రభాతవార్త:

గత నాలుగు రోజుల నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు వివిధ అంశాలపై పరస్పరం విమర్శలు చేసుకుంటూ మాటల యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అలాగే ధర్మపురిలో అభివృద్ధి పనులు ఏం జరగలేదని బిఆర్ఎస్ నాయకులు విమర్శించగా, అందుకు కౌంటర్ గా కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ అవి భారాస పార్టీ నాయకులకు కనిపించడం లేదా అంటూ విమర్శించారు. తిరిగి బారాస నాయకులు సోమవారం కాంగ్రెస్పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ నాయకుల తీరు సరైనది కాదంటూ విమర్శ చేశారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తూ మరోసారి మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అభివృద్ధిలో విఫలమని భారాస నాయకులు విమర్శిస్తే, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. అలాగే ఒకవైపు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్న భారాస నాయకులు తమ ఎమ్మెల్యే ద్వారా పనులు చేయించుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఎవరైనా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందితే వ్యక్తిగతంగా సాయం అందించినట్టు భావించకూడదని బారాస నాయకులు పేర్కొంటూ విమర్శిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడక ముందే కాంగ్రెస్, బారాస నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండంతో స్థానికంగా రాజకీయం వేడెక్కింది. కాగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఆయా పార్టీల మధ్య తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# సబ్సిడీ జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జీలుగు విత్తనాలు 50 శాతం సబ్సిడీపై మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చిరొట్టే ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుందని, భూమికి నత్రజని ఇతర పోషకాలను అందిస్తాయాన్ని తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడి , రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయన్నారు. 50 శాతం సబ్సిడీ తర్వాత 30 కిలోల బ్యాగు ధర రైతుకు రూ. 2138 అవుతుంది, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రెండున్నర ఎకరాల వరకూ వరి సాగు చేసే రైతులకు ఒక్క బ్యాగు జీలుగు విత్తనాలు, ఆపైన సాగు చేసే వారికి రెండు బ్యాగులు అందించబడుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను సకాలంలో పొందగలరని అన్నారు. రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి, ఏ ఈ ఓ కరుణ, డైరెక్టర్లు జేరిపోతుల కొమురయ్య, చాడ సత్తయ్య, కట్ట లక్ష్మణ్ రావు రైతులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థినులను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే 17, 18 తేదీలలో ఉత్తరాఖండ్ హరిద్వార్ ఓకేనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. అంతర్జాతీయ కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి మహాత్మ జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అండర్ 14 కట్ ఆఫ్ కుమితి విభాగంలో 2 బంగారు పతకాలు, 3వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. అండర్ 14 కటాస్ కుమితి విభాగంలో టి. శరణ్య బంగారు వెండి, పతకం జి.కృష్ణవేణి బంగారు, కాస్య పథకం జీ.వైష్ణవి వెండి కాస్య పథకం టి రక్షిత వెండి కా కాస్య పథకం యు కీర్తన వెండి కాశ్యం పథకం సాధించడం జరిగిందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్, ప్రిన్సిపాల్ మనిదీప్తి ఇన్స్పెక్టర్ అలేఖ్య విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ ఐఎంఏ భవన్ లో జగిత్యాల ఐఎంఏఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వైద్యుల చే మే 28 వ తేదీన నిర్వహించే ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. హేమంత్,ప్రధాన కార్యదర్శి డా.శ్రీనివాస్, ట్రెజరర్ డా.సుధీర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ బ్రోచర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 24న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలోని ట్రినిటి కళాశాలలో డ్రైవ్కు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. 24న శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 15 పైగా బహుళ జాతీయ కంపెనీలు ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపడుతారని తెలిపారు. ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, ఎంబిఎ ఉత్తర్కులైన 2022 , 2023, 2024 విద్యార్థులు ప్రస్తుతం చివరి సంవత్సరం 202425 ఇంజనీరింగ్, ఎంబిఎ చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అకాడమిక్స్నాప్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.గణేష్, ఎఓ సురేష్, రాజిరెడ్డి, హెచ్ఓడిలు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, పద్మిని, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ రామ్మోహన్, చొప్పరి వంశీ తదితరులున్నారు.

# రెడ్ క్రాస్ సభ్యుల సంఖ్యను మరింత పెంచాలి

జిల్లా చెర్మన్ కావేటి రాజగోపాల్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో రెడ్ క్రాస్ మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టి జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యుల సంఖ్యను పెంచాలని జిల్లా చెర్మన్ కావేటి రాజగోపాల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా చెర్మన్ కావేటి రాజగోపాల్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతీ మండలంలో రెడ్ క్రాస్ మండల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రత్నాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణం చేపడుతున్న సందర్భంగా పెద్దపల్లి రెడ్ క్రాస్ సభ్యులు వారికి తోచిన విరాళాన్ని అందించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్య అవసరాల నిమిత్తం సామగ్రిని రెడ్ క్రాస్ ద్వారా అందించారు. ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, జిల్లా ట్రెజరర్ వీరగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పంపాటి శ్రీకాంత్, డివిఎస్ మూర్తి, వెంకటేష్, తాళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# ప్రోహిబిషన్ ఆక్ట్ ను కఠినంగా అమలు చెయ్యాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లో ప్రోహిబిషన్ ఆక్ట్ ను కఠినంగా అమలు చెయ్యాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం మండల అధ్యక్షుడు జంగిలి సత్యం ఆద్వర్యం లో తహసీల్దార్ వరందన్,ఎస్ ఐ చిర్ర సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రఖండ అధ్యక్షులు శాతల్ల లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి హిందు సమాజం గోవులను ఆరాధ్య దైవంగా పూజిస్తున్నారని వ్యవసాయంతో పాటు మానవాళి మనుగడకు గోవు ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి గోమాతను విచ్చలవిడిగా వదించి అమ్ముతున్నారని ముఖ్యంగా బక్రీద్ సమయం లో వాటిని రవాణా చేస్తూ గోవు వద ఎక్కువగా జరుగుతున్నదని గోవులను వదించే,రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జంగిలి సత్యం, ప్రఖండ అధ్యక్షులు శాతాల లక్ష్మణ్,గోశాల ప్రముఖ్ సమిండ్ల సత్యం, ఉస్కమల సత్యం, గుగ్గిల నరేష్, టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కమిటీ మండల అధ్యక్షుడిగా అశోక్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



దివ్యాంగుల మండల కమిటి అధ్యక్షుడిగా అగ్గిమల్ల గ్రామానికి చెందిన దడిగొప్పుల అశోక్ ను మంగళవారం దివ్యాంగుల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొల్లపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన దివ్యాంగుల సభ్యుల సమక్షం లో నూతన కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దడిగొప్పుల అశోక్,చీఉపాధ్యక్షలు నేరల్ల అశయ్య,ప్రధాన కార్యదర్శి అనంతుల శేఖర్, రెడపాక రాజేందర్,కోశాదికారి ఎస్ కె శేర్మియా,సహాయకార్యదర్శి చంద్రశేఖర్,గౌరవ అధ్యక్షులు మేడిచెల్మల శ్రీనివాస్,ముఖ్య సహదారులు తాండ్ర రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ దివ్యాంగుల కమిటి సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల దివ్యాంగుల సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రైతులకు ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జనుము, జీలుగుల విత్తనాలు పంపిణి కార్యక్రమాన్ని, ఎండపల్లి పిఎసిఎస్ (ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ)కార్యాలయం ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. మండల రైతులు విత్తనాలను తీసుకొని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారిని మోనిక,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి. మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణతో ఉపాధికి బాటలు

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

రామగిరి ప్రభాతవార్త:




వృత్తి నైపుణ్యత పెంపొందిం చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అధ్యక్షత వహించి సింగరేణి సంస్థ ద్వారా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో ఉచితంగా ఇస్తున్న శిక్షణ గురించి తెలియజేశారు.

తదుపరి మంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహి స్తుం దన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాం క్షి ంచారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో రాష్ట్రంలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి, ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని





కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఆర్.డి.ఓ. సురేష్, ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

వేములవాడ, ప్రభాతవార్త.




పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ సేవా సమితి ప్రతినిధి మెట్టల మహేష్ ఆధ్వర్యంలో శోభయాత్ర సందర్భంగా స్థానిక నగరేశ్వర ఆలయం వద్దకు పెద్ద ఎత్తున హనుమాన్ దీక్షాపరులు, భక్తులు చేరుకొని జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగించారు. నృత్యాలు చేస్తూ వేములవాడ పట్టణంలోని అన్ని పురవీధుల గుండా భక్తి శ్రద్ధలతో శోభయాత్ర చేపట్టారు. స్వాములకు వీధివీధినా మహిళలు, భక్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా అభిషేకాలు నిర్వహించారు. శోభయాత్రకు ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వన్‌టౌన్ సిఐ వీర ప్రసాద్ తదితరులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి, శోభయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేతలు నామాల లక్ష్మీరాజం, ఇప్పపూల అజయ్, అన్నారం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులతోపాటు హనుమాన్ సేవా సమితి సభ్యులు సనుగుల సత్యం, బోనాల శివ, కొలకాని హరీష్, మాకాశి ప్రసాద్, వజియ్, సాయి, ప్రసాద్, నాని, ధనుంజయ్, కుమ్మరి మారుతి తదితరులున్నారు.

# పెద్దల చట్టం ధరణి... పేదల చట్టం భూ భారతి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




పెద్దల చట్టం గత ప్రభుత్వం రూపొందించిన ధరణి అని, పేదల చట్టం ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టమని, దేశానికి ఆదర్శంగా కాంగ్రెస్ ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, డి.శ్రీధర్ బాబులు ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు. భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని, వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలోని భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్థాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలొగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు. ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహశీల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్‌లు సంజీవ్, తిరుపతి రెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



